మా కలం.. మీ గళం..
RNI : APTEL/ 2017/74310
# మన గళం
దిన పత్రిక
పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ   ఎడిటర్ : నంద కిషోర్   సంపుటి : 08   సంచిక : 23   శనివారం   21 - 06 - 2025   పేజీలు: 8   వెల: 4

## ది....'లీడర్'



4లో..



## విమానాన్ని ఢీకొట్టిన పక్షి

### - తిరుగు ప్రయాణం రద్దు

మన గళం, న్యూఢిల్లీ : ఎయిర్ ఇండియా విమానాలు వరుస కష్టాలను ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది. ఢిల్లీ నుంచి పుణెకు శుక్రవారం ఉదయం బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానాన్ని పక్షి ఢీకొట్టడంతో తిరుగు ప్రయాణాన్ని రద్దు చేశారు. విమానం సురక్షితంగా పుణెలో ల్యాండ్ అయిందని, సేఫ్టీ చెక్‌లో విమానాన్ని పక్షి ఢీకొట్టినట్టు గుర్తించామని ఎయిర్

2లో..

### ఆటవిక పాలన నుంచి
## అభివృద్ధికి బాటలు వేశాం

- ప్రజలే తన కుటుంబ సభ్యులు, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తా..



మన గళం డెస్క్ : బీహార్‌ను ఆటవిక రాజ్యంలోని నెట్టిన ఘనత కాంగ్రెస్, ఆర్జేడీలదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు ఎన్డీయే హయాంలో బీహార్ బలమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. బీహార్‌లోని సివాన్‌లో శుక్రవారం నాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణమని అన్నారు. ఎన్డీయే హయాంలో సాధించిన

2 లో..



### నిజం ఒప్పుకున్న పాకిస్తాన్
## ఉప ప్రధానమంత్రి

మన గళం, న్యూఢిల్లీ : భారతదేశం తర్వాత, ఇప్పుడు పాకిస్తాన్ కూడా రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ తీసుకురావడంలో అమెరికా పాత్రను ఖండించింది. పాకిస్తాన్ అభ్యర్థన మేరకు సౌదీ అరేబియా కాల్పుల విరమణ కోసం భారతదేశంతో మాట్లాడిందని పేర్కొంది. పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ఒక పాకిస్తాన్ వార్తా ఛానెల్‌కు ఇచ్చిన ఇంట

2లో..

### పవన్ కల్యాణ్
## కనిపించడం లేదు



- కూటమి నాయకుల గెలుపు మాయ అని శ్యామల వ్యాఖ్య

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. వైసీపీ అధికార ప్రతినిధి, ప్రముఖ యాంకర్ శ్యామల తాజాగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణలను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు చేశారు.

2 లో..

# వేడుకలకు సర్వం సిద్ధం

- విశాఖలో జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం
- హాజరుకానున్న ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- సాగర తీరంలో 5 లక్షల మందితో యోగాసనాలు, ప్రపంచ రికార్డు లక్ష్యం
- ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు 34 కిలోమీటర్ల మేర కార్యక్రమం
- రూ.62 కోట్ల వ్యయంతో ఏర్పాట్లు, పటిష్ట భద్రతా చర్యలు



మన గళం, విశాఖపట్నం : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని “యోగాంధ్ర 2025” కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. జూన్ 21వ తేదీన (శనివారం) విశాఖ సాగర తీరంలో జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా భారత ప్రధా నమంత్రి నరేంద్ర మోదీ హాజరు కానున్నారు. ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా యోగాసనాలు వేయనున్నారు. సుమారు 5 లక్షల మంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, తద్వారా ప్రపంచ రికార్డు సృష్టించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.



**- సాగర తీరం వెంబడి అపూర్వ ఘట్టం**

ఈ మెగా ఈవెంట్ కోసం విశాఖ ఆర్కే బీచ్‌లోని కాళీమాత ఆలయం నుంచి విజయనగరం జిల్లా భోగాపురం వరకు సుమారు 34 కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని యోగా వేదికగా తీర్చిదిద్దారు. బీచ్ రోడ్డులో మొత్తం 326 కంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేశారు. ప్రతి 40 అడుగులకు ఒక చిన్న వేదికను నిర్మించారు. ఈ ఏర్పాట్ల దృష్ట్యా, శుక్రవారం (జూన్ 20) నుంచే బీచ్ రోడ్డులో వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. కార్యక్రమంలో పాల్గొనేవారికి ముందుగానే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి, క్యూఆర్ కోడ్

2లో..



### ఏపీ ఎడ్‌సెట్
## ఫలితాలు విడుదల

మన గళం, అమరావతి : ఏపీ ఎడ్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. శుక్రవారం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ ఫలితాలను సోషల్ మీడియా ఎక్స్ వేదికగా విడుదల చేశారు. గణితం, భౌతిక శాస్త్రాలు, సామాజిక అధ్యయనాలు, జీవశాస్త్రం, ఇంగ్లీష్ ఇలా మొత్తం ఐదు విభాగాల్లో 99.42 శాతం అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించి నట్లు తెలిపారు. మొత్తం 17,795

2 లో..

### భూమన ఆరోపణలపై
## స్పందించిన టీటీడీ

మన గళం, తిరుమల : తిరుమల తిరుపతి దేవస్థానంపై వైఎస్సార్ సీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలపై టీటీడీ బోర్డు స్పందించింది. టీటీడీపై భూమన ఆరోపణలు అవాస్తవాలు, అభూత కల్పనలే అని స్పష్టం చేసింది. భూమన నిర్దిష్టమైన ఆధారాలు లేకుండా టీటీడీ మీద బురద జల్లడం శోచనీయమంటూ మండిపడింది. టీటీడీ బోర్డు ఇంకా ఏమందంటే.. 'శ్రీవారి ఆలయంలో తరతరాలుగా వస్తున్న వేద పారాయణానికి తూట్లు పొడిచే ప్రయత్నం జరుగుతోందని.. వేద పారాయణ చేసే వారితో

### అప్రజాస్వామికంగా మాట్లాడే వారిని
## ప్రజలు గమనించాలి

- మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందన
- సినిమా డైలాగులు నిజ జీవితంలో కుదరవని హితవు



మన గళం, అమరావతి : రాష్ట్రంలో అప్రజాస్వామికంగా వ్యవహరించేవారిని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిని ఉపేక్షించబోమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అటువంటి వారిని ప్రజలు నిశితంగా గమనించాలని, అసాంఘిక శక్తుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ఆయన హెచ్చరించారు. వైసీపీ అధినేత జగన్ సినిమా డైలాగులతో చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పవన్ కల్యాణ్ గురువారం మీడియా ద్వారా స్పందించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలను కట్టడి చేయకపోగా, వాటిని సమర్థించేలా మాట్లాడే వారి నేరపూరిత ఆలోచనలను ప్రజలు గమనించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడటం కూడా నేరమేనన్న విషయాన్ని ఎవరూ మరచిపోరాదని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అందరూ సంయమనం పాటించాలని, రెచ్చగొట్టే వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. సినిమాల్లో చెప్పే డైలాగులు సినిమా

2లో..



### జగన్‌కు తెర వెనుక
## సంబంధాలు

- వైఎస్ జగన్‌పై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు

మన గళం, విశాఖపట్నం : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి వైఎస్ జగన్ దత్తపుత్రుడని ఆరోపించారు. బీజేపీతో వైఎస్ జగన్‌కు తెర వెనుక సంబంధాలు ఇప్పటికీ ఉన్నాయని ఆమె స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా శుక్రవారం విశాఖపట్నంలో వైఎస్ షర్మిల విలేకరులతో మాట్లాడారు. వైఎస్ఆర్‌సీపీకి అధినేతగా ఉన్న వైఎస్ జగన్ ఈ విధంగా వైలంట్‌గా వ్యాఖ్యలు చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. నరికేస్తాం.. లాంటి పదాలను వాడడం,

2 లో..

# విమానాన్ని ఢీకొట్టిన పక్షి

**మొదటి పేజీ తరువాయి** ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. ఎయిరిండియా విమానం వెంటనే ఢిల్లీకి తిరిగి వెళ్లాల్సి ఉందని, అయితే పక్షి ఢీకొట్టడంతో రిటర్న్ ఫ్లైట్‌ను రద్దు చేశామని తెలిపింది. ప్రయాణికులకు బోర్డింగ్, రీఫండ్ ఏర్పాట్లు చేసినట్టు తెలిపింది. ప్రత్యామ్నాయ ఫ్లైట్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొంది. కాగా, పలు అంతర్జాతీయ విమాన సర్వీసులతోపాటు దేశంలో నడిచే వివిధ విమాన సర్వీసులను సైతం రద్దు చేస్తున్నట్లు ఎయిర్ ఇండియా శుక్రవారంనాడు ప్రకటించింది. విమాన సర్వీసుల భద్రత తనిఖీలు, వాతవరణ పరిస్థితులు, ఆకాశ మార్గంలో విధించిన నిబంధనలు కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. రాబోయే కొద్ది వారాల్లో 15 శాతం అంతర్జాతీయ సర్వాసులను తగ్గించాలని నిర్ణయించినట్టు చెప్పింది. జూన్ 20 నుంచి జూలై ప్రథమార్ధం వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది.

# ఆటవిక పాలన నుంచి అభివృద్ధికి బాటలు వేశాం

**మొదటి పేజీ తరువాయి** కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని, 26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు. పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజలే తన కుటుంబ సభ్యులనీ, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తామని, వారి కోసం రేయింబవళ్లూ శ్రమిస్తామని,



తమ కల నిజమయ్యేంత వరకూ విశ్రాంతి తీసుకునేది లేదని చెప్పారు. బీహార్ స్వాతంత్ర్య సమరయోధుల గడ్డ అని ప్రశంసించారు. భారతదేశం గ్లోబల్ పవర్‌గా ఎదగడంలో బీహార్ కీలక భూమిక వహిస్తోందని చెప్పారు. భారతదేశం శీఘ్రగతిన పురోగమిస్తుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, త్వరలోనే ప్రపంచలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలువనుందని వారు బలంగా నమ్ముతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ (పీఎంఏవై-యూ) కింద 6,600 మంది లబ్ధిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవై-యూ లబ్ధిదారులకు తొలి విడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మర్హౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిజం ఒప్పుకున్న పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి

**మొదటి పేజీ తరువాయి** ర్వ్యూలో సంచలన విషయాలు బయటపెట్టారు. పాకిస్తాన్‌లోని రెండు ప్రధాన వైమానిక స్థావరాలు, నూర్ ఖాన్ మరియు షోర్కోట్‌లపై భారతదేశం దాడి చేసిందని ఇషాక్ దార్ ఇంటర్వ్యూలో అంగీకరించాడు. మే 6-7 తేదీల మధ్య రాత్రి, పాకిస్తాన్ ఎదురుదాడికి సిద్ధమవుతున్నప్పుడు, భారతదేశం వైమానిక దాడి చేసి నూర్ ఖాన్-షోర్కోట్ వైమానిక స్థావరాన్ని దెబ్బతీసిందని ఆయన వెల్లడించారు. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ తీసుకురావడంలో సౌదీ అరేబియా చొరవను ఇషాక్ దార్ అంగీకరించారు. భారత దాడుల తర్వాత, సౌదీ అరేబియా యువరాజు భారతదేశంతో ఫోన్‌లో మాట్లాడాలని ప్రతిపాదించారని, ఆపై పాకిస్తాన్ సమ్మతి తర్వాత, సౌదీ అరేబియా భారతదేశంతో మాట్లాడిందని ఆయన అన్నారు. 'భారత దాడుల తర్వాత దాదాపు 45 నిమిషాల తర్వాత, సౌదీ అరేబియా యువరాజు ఫైసల్ ఫోన్‌లో మాట్లాడారు. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో మాట్లాడాలా అని యువరాజు అడిగారు. పాకిస్తాన్ ఆపడానికి సిద్ధంగా ఉంటే, భారతదేశం కూడా ఆపవచ్చు. దీనికి అవును అని చెప్పాను. కొంత సమయం తర్వాత యువరాజు మళ్ళీ ఫోన్ చేసి జైశంకర్‌తో అన్నీ చెప్పానని చెప్పాడు' అని ఇషాక్ దార్ అన్నారు. ఇషాక్ దార్ వాదనతో, భారత్-పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలను శాంతింపజేయడంలో సౌదీ అరేబియా ముఖ్యమైన పాత్ర పోషించిందని ఇప్పుడు స్పష్టమైంది.

# అప్రజాస్వామికంగా మాట్లాడే వారిని ప్రజలు గమనించాలి

హాళ్ల వరకే బాగుంటాయని, వాటిని నిజ జీవితంలో అమలుచేస్తామంటే ప్రజాస్వామ్యంలో కుదరదని ఆయన హితవు పలికారు. చట్టం, నియమ నిబంధనలను ప్రతిఒక్కరూ పాటించాల్సిందేనని నొక్కిచెప్పారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు మరింత జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించేలా ప్రవర్తించే అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపాలని పోలీసులకు ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని, అవసరమైతే రౌడీషీట్లు తెరిచి అలాంటి వారిని అదుపులోకి తీసుకుంటామని పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

# జగన్‌కు తెర వెనుక సంబంధాలు

సమర్థించడం ఏంటంటూ వైఎస్ జగన్‌ను ఆమె సూటిగా ప్రశ్నించారు. వైఎస్ జగన్ ముమ్మాటికి మోదీకి దత్త పుత్రుడేనన్నారు. ప్రధాని మోదీ విశాఖపట్నం వస్తున్నారని.. విభజన హామీలు ఇప్పటికీ అమలు చేయక పోవడంతో ప్రజలు గుండెలు మండిపోతున్నాయని పేర్కొన్నారు. ఏపీకి ప్రధాని మోదీ వచ్చినప్పుడు ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చి.. ఆ మాట తప్పారంటూ ఆమె మండిపడ్డారు. ప్రత్యేక హోదాపై ప్రధాని మోదీ మోసం చేస్తున్నా.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏమి మాట్లాడడం లేదని విమర్శించారు. వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాల్సి ఉందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు తగ్గించడం సరికాదని.. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడం, పోలవరం ప్రాజెక్ట్, రాజధానిని నిర్మించ



వలసింది కేంద్రమేనని ఆమె స్పష్టం చేశారు. రాజధాని అమరావతి నిర్మించాల్సిన బాధ్యత కూడా మోదీదే అన్నారు. రాజధానికి అప్పులు ఇవ్వడం సరికాదని అభిప్రాయపడ్డారు. స్టీల్ ప్లాంట్లపై ప్రధాని మోదీ వైఖరి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయవద్దని ప్రధానికి ఈ సందర్భంగా వైఎస్ షర్మిల విజ్ఞప్తి చేశారు. విశాఖ పర్యటనకు ప్రధాని మోదీ వచ్చినప్పుడు వీటన్నింటికి సమాధానం చెప్పవలసిన బాధ్యత ఆయనపై ఉందన్నారు. మోదీ చేస్తున్న అన్యాయాలకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మద్దతు పలుకుతున్నారని విమర్శించారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై గట్టిగా ప్రశ్నిస్తుంది కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల గుర్తు చేశారు. ఏపీ ప్రజలు పడుతున్న అన్ని సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆమె సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో యోగాంధ్ర అవసరమా? అంటూ ప్రభుత్వాన్ని ఆమె సూటిగా ప్రశ్నించారు. మరోవైపు జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించామని తెలిపారు.

# పవన్ కల్యాణ్ కనిపించడం లేదు



కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పవన్ కల్యాణ్ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని, బాలకృష్ణ తన నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న శ్యామల, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీరుపై తన నిరసనను వినూత్నంగా తెలిపారు. "డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారు ఎక్కడైనా కనిపించారా?" అని రాసి ఉన్న ప్లకార్డును ఆమె ప్రదర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అనేక అంశాలపై గళమెత్తిన పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల మధ్యకు రావడం లేదని శ్యామల విమర్శించారు. ఆయన ఎక్కడున్నారో చెప్పాలంటూ నిలదీశారు. ఈ వ్యాఖ్యలు, ప్లకార్డు ప్రదర్శన ఇప్పుడు సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చనీయాంశమయ్యాయి. బాలకృష్ణపైనా శ్యామల ఘాటు వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్రంలో కూటమి నాయకులది గెలుపు కానే కాదు.. అదంతా మాయ" అని ఆమె అన్నారు. హిందూపురంలోని ఒక పోలింగ్ కేంద్రంలో వైసీపీకి కేవలం ఒక్క ఓటు మాత్రమే రావడం బాలకృష్ణ గెలుపు ఎంత కృత్రిమమో తెలియజేస్తోందని ఆమె ఆరోపించారు. "బాలకృష్ణది అసలు గెలుపే కాదు" అని శ్యామల స్పష్టం చేశారు.

# భూమన ఆరోపణలపై స్పందించిన టీటీడీ

అవహేళనగా మాట్లాడారనటం పూర్తిగా అవాస్తవం. తిరుమలలోని అన్ని ముఖ్య ప్రాంతాలతో పాటు కాలిబాట మార్గాల్లో కూడా ఓం నమో వేంకటేశాయ నామాన్ని ప్రతిధ్వనించేలా ఏర్పాటు చేశాం. వేద పాఠశాలల్లో వేద విద్యార్థులకు శారీరక, మానసిక దృఢత్వం పెంచే విధంగా కూడా చర్యలు చేపడుతున్నాం. శ్రీవారి ఆలయంలో విధులు నిర్వర్తించే అర్చకులను తనిఖీ చేయడమన్నది పూర్తిగా వాస్తవ దూరం. అర్చకులకు ఇచ్చే గౌరవంలో ఎలాంటి లోటుపాట్లు లేవు. ఆలయం లోపల ఇటీవల కాలంలో అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగింది. శ్రీవారి దర్శనాలు, తీర్థ ప్రసాదాలు, తదితర అంశాలపై భక్తుల నుంచి అభిప్రాయ సేకరణ విధానాన్ని ప్రారంభించి పారదర్శకతకు పెద్దపీట వేశాం. టీటీడీ కేటాయించిన స్థలానికన్నా ఎక్కువ స్థలం ఆక్రమించి నిర్మాణం చేపట్టినందుకు కోర్టు ఆదేశాలు ప్రకారం విశాఖ శారదా పీఠం, మరో రెండు మఠాలకు నోటీసులు జారీ చేశాం. ఏఐ టెక్నాలజీతో దర్శనం చేయిస్తామని చెప్పి.. భక్తులను అడ్డుకుంటున్నారని అవాస్తవాలు పలికే ముందు నిజాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా పరిస్థితులను ఎప్పటికప్పుడు విశ్లేషించి భక్తుల సౌకర్యార్థం శాస్త్రీయ పద్ధతిలో సమయ పాలన పాటిస్తూ.. క్యూలైన్లను పకడ్బందీగా నిర్వహిస్తూ వస్తున్నాం. ఎక్కువ స్థలం ఆక్రమించి నిర్మాణం చేపట్టినందుకు కోర్టు ఆదేశాలు ప్రకారం విశాఖ శారదా పీఠం, మరో రెండు మఠాలకు నోటీసులు జారీ చేశాం. ఏఐ టెక్నాలజీతో దర్శనం చేయిస్తామని చెప్పి.. బయట క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు 22 ఫుడ్ కౌంటర్లను అదనంగా ఏర్పాటు చేసి శ్రీవారి సేవకుల ద్వారా అన్నపానీయాలను అందిస్తున్నాం. చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా వారాంతాల్లో భక్తులకు సౌకర్యవంతమైన దర్శనాలను అందిస్తున్నాం. ఏఐ ప్రాజెక్టు సాకారం కావడానికి టీటీడీ అన్ని చర్యలు తీసుకుంటోంది.

# ఏపీ ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల



మంది పరీక్షకు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 14,527 మంది అర్హత సాధించారని మంత్రి వెల్లడించారు. ర్యాంక్ కార్డులను వెబ్‌సైట్‌లో అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్ నెంబర్, హాల్‌టికెట్ నెంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేసి ర్యాంక్ కార్డును తెలుసుకోవచ్చు. అలాగే మన మిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా కూడా ఫలితాలను పొందే అవకాశాన్ని కల్పించింది సర్కార్. ముందుగా ఏపీ వాట్సప్ నంబర్‌కు హాయ్ మెసేజ్ చేయాలి.. తరువాత సెలక్ట్ సర్వీస్‌లో విద్యాసేవలు ఆప్షన్‌ను ఎన్నుకోవాలి. అందులో ఏపీ ఎడ్‌సెట్ ఫలితాలపై క్లిక్ చేసి.. హాల్ టికెట్ నెంబర్, రిజిస్ట్రేషన్ నెంబర్‌ను ఎంటర్ చేసిన వెంటనే ఫలితాలు, ర్యాంక్ కార్డు వచ్చేస్తుంది.

# యోగాంధ్ర వేడుకలకు సర్వం సిద్ధం

ద్వారా ప్రవేశం కల్పిస్తారు. ప్రతిఒక్కరికీ ఉచితంగా యోగా మ్యాట్, టీ షర్టులు అందజేస్తారు.

**- రూ.62 కోట్లతో విస్తృత ఏర్పాట్లు**

సుమారు 62 కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పాల్గొనేవారి సౌకర్యార్థం 3 వేల తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. ప్రతి ఐదు కంపార్ట్‌మెంట్‌లకు ఒక వైద్య శిబిరాన్ని, ప్రధాన వేదిక వద్ద పది పడకల తాత్కాలిక ఆసుపత్రిని సిద్ధం చేశారు. ప్రజల తరలింపు కోసం 3,600 ఆర్టీసీ బస్సులతో పాటు 7,295 ప్రైవేటు బస్సులను ఏర్పాటు చేశారు.

ఒకవేళ శనివారం వర్షం కురిస్తే, కార్యక్రమానికి అంతరాయం కలగకుండా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మైదానంలో సుమారు 20 వేల మంది గిరిజన విద్యార్థులతో ప్రత్యేక యోగా కార్యక్రమం కూడా జరగనుంది. ఇక్కడ కూడా పది పడకల ఆసుపత్రిని నిర్మించారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో విశాఖలో కనీవినీ ఎరుగని రీతిలో భద్రతా ఏర్పాట్లు చేశారు. మొత్తం 10 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, బీచ్ రోడ్డు వెంబడి 2 వేల సీసీ కెమెరాలను అమర్చారు. కార్యక్రమ పర్యవేక్షణకు 26 మంది ప్రముఖ యోగా గురువులు, 1500 మంది శిక్షకులు, 6300 మంది వాలంటీర్లు సేవలందించనున్నారు. తూర్పు నౌకాదళం కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటోందిబీ వారి ఆధ్వర్యంలో 11 యుద్ధ నౌకలపై యోగా సాధన



చేయనున్నారు. ప్రధాని మోదీ కాన్వాయ్ కోసం ఐఎన్‌ఎస్ డేగ నుంచి కమాండ్ గెస్ట్ హౌస్ వరకు పోలీసులు ఇప్పటికే ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గిన్నిస్ రికార్డు సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర మంత్రి నారాయణ తెలిపారు.

## చరిత్రలో నిలిచేలా - రికార్డులు సృష్టించేలా యోగాంధ్ర



మనగళం, కర్నూలు :విశాఖ వేదికగా నేడు అంతర్జాతీయ యోగా డే ను ఘనంగా నిర్వహించుకుందామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పిలుపు నిచ్చిన సంధర్బంగా ఈ రోజు విశాఖపట్నం పశ్చిమ శాసనసభ్యులు ఘనబాబు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో యోగాంధ్ర సన్నాహాక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నంద్యాల నాగేంద్ర, తుగ్గలి నాగేంద్ర పాల్గొన్నారు.ఈ సంధర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యోగాతోనే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు 75 ఏళ్ల వయస్సులోనూ రాష్ట్రాభివృద్ధికి రేయింబవళ్ళు పనిచేయడానికి కారణం యోగానేనని తెలిపారు. ఆరోగ్యాంధ్రాతోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్ను ఉద్దేశంతో యోగాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కేవలం ఓ కార్యక్రమంగా కాకుండా విశాఖ నడిబొడ్డున గిన్నిస్ రికార్డు సాధించేలా యోగాంధ్రను నిర్వహిస్తున్నారన్నారు.

## క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం


డా కె.జె. గోవింద రెడ్డి

మనగళం, కర్నూలు : క్రీడలను అభ్యసించేవారు సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని డాక్టర్ కేజీ గోవిందరెడ్డి అన్నారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలంపిక్ డే రన్ సందర్భంగా శుక్రవారం స్టేడియంలో జరిగిన అంతర్ పాఠశాలల తైక్వాండో సాఫ్ట్ బాల్ చెస్ పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ఇలాంటి క్రీడా పోటీలలో పాల్గొనడం ద్వారా వారిలో దాగివున్న ప్రతిభ ఆధారంగా ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొన్నందుకు వీలుంటుందని ఆయన తెలియజేశారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించే వారికి మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జి. శ్రీనివాసులు, నిర్వహణ కార్యదర్శి సునీల్ కుమార్, ఒలింపిక్ క్రీడల కన్వీనర్ రుద్రా రెడ్డి, ఈశ్వర్ నాయుడు, రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## రోజూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- యోగ దినోత్సవంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి
- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు పిలుపు



మనగళం, కర్నూలు :ప్రతిరోజు యోగా ఆసనాలు వేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని నగర పాలక కమిషనర్ యస్. రవీంద్ర బాబు అన్నారు. శుక్రవారం ఆయన ఖానా ఖజానా వద్ద స్ట్రీట్ యోగ లో పాల్గొని ఆసనాలు చేశారు. అదేవిధంగా స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని మెప్మా ఆర్‌పిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మానవుడి ఆరోగ్యానికి సంబంధించి యోగ మన దేశ వారసత్వమని, దీనిని ప్రజలు క్రమం తప్పకుండా ప్రతిరోజు ఆసనాలు వేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని తెలిపారు. గడిచిన నెల రోజులుగా యోగ మాసోత్సవంలో భాగంగా అనేక చైతన్యపరమైన కార్యక్రమాలను నిర్వహించామని, ప్రతి సచివాలయ పరిధిలో ఉచిత యోగ ఆసనాల శిక్షణ ఇచ్చామన్నారు. 2.50 లక్షలకు పైగా ప్రజలు యోగ శిక్షణకు నమోదు చేసుకోగా, మూడు దశల్లో మూడు రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని అవుట్ డోర్ స్టేడియంలో 5 వేల మందితో యోగ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి సచివాలయాల పరిధిలో యోగ డే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నగరంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని, ఆదిశగా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్న రాముడు, మెప్మా పీడీ వెంకట నాగశివలీల, యోగభ్యాసకులు అవినాష్, లలిత కళా సమితి అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక,వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కండి

- సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ పిలుపు




మనగళం, కర్నూలు :ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా రవాణా రంగ విధానాలకు నిరసనగా జులై 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆటో డ్రైవర్ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ ఆటో డ్రైవర్లకు పిలుపునిచ్చారు.శుక్రవారం కార్మిక కర్షక భవన్ సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ న్యూ సిటీ నగర మూడవ మహాసభ ఆటో యూనియన్ అధ్యక్షులు యస్. హుసేన్ వలి అధ్యక్ష తన జరిగింది. మహాసభ ప్రారంభానికి ముందు గత మూడు సంవత్సరాల కాలం లో మరణించిన సిఐటియు ప్రముఖ నాయకులకు డ్రైవర్లకు సంతాపం తెలియజేశారు. అనంతరం మూడవ న్యూ సిటీ నగర మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ సిఐటియు న్యూ సిటీ అధ్యక్షులు .నరసింహులు మాట్లాడుతూ ఆటో కార్మికుల కోసం నిరంతరం పనిచేసే సంఘం సిఐటియు అని సంఘ విస్తరణకు బలోపేతానికి డ్రైవర్ల అందరూ పెద్ద సంఖ్యలో కృషి చేయాలి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ జీవోలు సెక్షన్ల రూపంలో డ్రైవర్ల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నాయని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు డ్రైవర్లకు వర్తించకుండా రవాణా రంగంపై ముక్కు పిండి వసూలు చేయడమే ప్రభుత్వ విధానంగా ఉందని వారన్నారు. ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్లను పూర్తిగా వ్యతిరేకించిన ప్రభుత్వం అదే పనిగా జిల్లాల వ్యాప్తంగా టెస్టింగ్ సెంటర్లను ఏర్పాటుచేసి వాహన యజమానులను డ్రైవర్లను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఇవే కాకుండా కార్మికులకు అనుకూలంగా ఉన్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం మార్పు చేసి నాలుగు లేబర్ కోట్లుగా విభజించిందని వీటివల్ల కార్మికులు కట్టు బానిసలుగా యాజమాన్యాల చూస్తాయని వారన్నారు. కార్మిక హక్కులను కాల రాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని వారు ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ న్యూ సిటీ ప్రధాన కార్యదర్శి బి రాధాకృష్ణన మాట్లాడుతూ వాహన మిత్ర 15 వేల రూపాయలు ఇవ్వాలని, ఆటో డ్రైవర్లకు పిఎఫ్ ఈఎస్ఐ ఉచిత ప్రమాద భీమా ఏ టి ఎస్ సెంటర్ల రద్దు, డ్రైవింగ్ టెస్ట్లో సెన్సార్ సిస్టం రద్దు చేయాలన్నారు.

## రెవెన్యూ ఉద్యోగులు సేవా భావంతో పని చేయాలి

- ప్రజలకు సేవలందించడంలో రెవెన్యూ శాఖ ది కీలకమైన పాత్ర
- ఆంధ్ర ప్రదేశ్ లో రెవెన్యూ శాఖలో నూతన సంస్కరణలు
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



మనగళం, కర్నూలు : రెవెన్యూ ఉద్యోగులు సేవా భావంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో రెవెన్యూ డే సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా,జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సర్వీస్ అనగానే గర్వించదగిన అనుభూతి వస్తుందన్నారు. రెవెన్యూ శాఖలో ఏ స్థాయిలో ఉన్న ఉద్యోగి అయినా ఈ శాఖలో పని చేస్తున్నందుకు గర్వపడతారన్నారు. రెవెన్యూ శాఖ అన్ని శాఖలకు తల్లి లాంటిదన్నారు.. రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన తర్వాతే మిగిలిన శాఖలు రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు సేవలందించడంలో రెవెన్యూ శాఖ ది కీలకమైన పాత్రని కలెక్టర్ పేర్కొన్నారు. లా అండ్ ఆర్డర్, విపత్తు నిర్వహణ, ఫైల్స్ నిర్వహణ తదితర పబ్లిక్ కి సంబంధించి ఏ సర్వీసు అయినా మొట్టమొదటిగా ఉండే శాఖ రెవెన్యూ శాఖ అన్నారు. రెవెన్యూ శాఖలో కాలక్రమేణ అనేక మార్పులు, సంస్కరణలు వచ్చాయన్నారు. ఈ సంస్కరణల్లో తాను పాలుపంచుకున్నానని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. కడప లో డిప్యూటీ కలెక్టర్ గా శిక్షణ లో ఉన్న సమయంలో 2007- 08 లో ప్రజావాణి సాఫ్ట్వేర్ను రూపొందించి ప్రజల ఫిర్యాదుల పరిష్కారాలను ఆన్లైన్ చేయడం జరిగిందన్నారు. బ్యాంక్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అనుసంధానంతో లోన్ ఛార్జ్ క్రియేషన్ మాడ్యుల్ సాఫ్ట్వేర్ తెచ్చామన్నారు. ఈ యాప్ కి జాతీయ స్థాయిలో రెవెన్యూ డిపార్ట్మెంట్ కి అవార్డ్ వచ్చిందన్నారు. గుడివాడ ఆర్డీఓ గా పని చేస్తున్న సమయంలో ల్యాండ్ రికార్డ్ ల్లో ఆధార్ సీడింగ్ ప్రక్రియను రూపొందించామన్నారు..రెవెన్యూ శాఖకు సంబంధించిన 65 సర్వీస్ లను మీ సేవ కిందకు తెచ్చామన్నారు. ఈ క్రాప్ యాప్ ను కూడా 2014 సంవత్సరంలో చేశామని, ఇందు కోసం డేటా ఎంట్రీ చేసిన విఆర్ఓ లను కలెక్టర్ అభినందించారు. ఈ క్రాప్ యాప్ ఇప్పటికి చాలా రాష్ట్రాలు తీసుకొని రావడానికి చాలా కృషి చేస్తున్నాయన్నారు.. ఇక్కడ మాత్రం మనం 2014 సంవత్సరంలోనే ఈ క్రాప్ యాప్ ను తీసుకొని వచ్చామన్నారు. కడప ఆర్డీఓగా పని చేస్తున్న సమయంలో కొప్పర్తి లో 6 వేల ఎకరాలు భూసేకరణ, ఇళ్ళ నిర్మాణం కోసం 3 వేల ఎకరాలు, 14 రోడ్ విస్తరణ పనుల కోసం భూ సేకరణ యాప్ ను కూడా తయారు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికీ కడపకు వెళితే రోడ్ల విస్తరణ చూసినప్పుడు తనకు ఎంతో సంతృప్తి లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. మనం చేసిన పనులను తర్వాతి కాలంలో అక్కడికి వెళ్లినపుడు వాటిని చూస్తే ఎంతో సంతృప్తి లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. పని భారం ఎంత ఉన్నప్పటికీ కూడా మన దగ్గరికి వచ్చిన ప్రజలతో మాత్రం చాలా మర్యాద పూర్వకంగా మాట్లాడాలని కలెక్టర్ రెవెన్యూ సిబ్బందికి సూచించారు. సేవా భావంతో పని చేయాలని, అప్పుడే ప్రజల నుండి గౌరవం లభిస్తుందని కలెక్టర్ సూచించారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య మాట్లాడుతూ రెవెన్యూ శాఖ అతి ప్రాచీనమైన శాఖ అన్నారు. దాదాపు అన్ని ప్రభుత్వ శాఖల విభాగాలు ఈ శాఖ నుండి ఉద్భవించినవే అని, ప్రజలతో మమేకమైనది రెవెన్యూ శాఖ అన్నారు. అత్యధికంగా ప్రజలకు కావలసిన పనులు, వారి సమస్యల బాధ్యతలు మోయవలసిన శాఖ రెవెన్యూ శాఖ అన్నారు. ఈ శాఖలో ప్రలోభాలు,వత్తిడి అధికంగా ఉంటాయని, వాటిని అధిగమించి పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం దాదాపు అన్ని పనులు యాప్ ల ద్వారా మరియు ఆన్లైన్ లో చేయవలసి ఉన్నాయని, ఎటువంటి తప్పులు లేకుండా చేయాలని కోరారు. నిబద్ధతతో , నిస్వార్ధంగా ప్రజలకు సేవలు చేసే అవకాశం రెవెన్యూ శాఖకి ఉన్నందున ఉద్యోగస్తులందరూ ఆ విధంగా సేవలు చేసి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకుని రావాలని జాయింట్ కలెక్టర్ రెవెన్యూ శాఖ ఉద్యోగులను కోరారు. ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో శ్రీరామదాసు భద్రాచలం తహసీల్దారుగా బాధ్యతలు నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని రెవెన్యూ శాఖ సిబ్బంది పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం మనం చేస్తున్న అన్ని ఆన్లైన్ సేవలు దాదాపు మన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారి ఆధ్వర్యంలో అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. అనంతరం విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులు శ్రీమతి శశిదేవి, క్రిస్టఫర్, జయన్న, విజయుడు, హుస్సేన్, రమణ, ఆదినారాయణ, రామన్న, ఎల్ల రాముడు తదితరులను రెవెన్యూ సంఘం తరపున కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఘనంగా సన్మానించారు. అంతకముందు కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ భవనంలో రెవెన్యూ డే సందర్భంగా రెవిన్యూ ఉద్యోగుల రక్తదాన కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్ లను అందచేశారు. సమావేశంలో హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, అజయ్ కుమార్ , కొండయ్య, నాగ ప్రసన్న, సునీతా బాయ్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివ రాముడు, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

మనగళం, కర్నూలు :అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని,ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని, అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 23వ తేదీన జరుగు ధర్నాలను జయప్రదం చేయాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటమ్మ కోరారు 23వ తేదీన జరుగు ధర్నా గురించి తెలియజేస్తూ పీడీ ఆఫీసు నందు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.అంజిబాబు, జిల్లా నాయకులు గోవర్ధనమ్మ, జ్యోతి, బాల ధరగమ్మ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు కూటమి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే స్కీం వర్కర్ లందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చాయని కానీ హమి లను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమవుతుందని వారన్నారు. స్కీం వర్కర్లకు సంక్షేమ పథకాల అమలు చేయకపోవడం వలన తల్లికి వందనం లేదా వృద్ధులకు పెన్షన్లు ఇతర సంక్షేమ పథకాలు రాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అంగన్వాడీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని వేతనాలు పెంచాలని అనేక రకాలుగా ఆందోళన చేసినప్పటికీ వేతనాలు పెంచడం లేదని అన్నారు. సెల్ ఫోన్లు పనిచేయక నెట్ సౌకర్యం సరిగా లేకపోవడం వలన ఎఫ్ ఆర్ ఎస్ చేయలేక అంగన్వాడి ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. అన్ని రకాల యాప్లు రద్దు చేసి ఒకే రకమైన యాప్ను ఏర్పాటు చేయాలని కోరారు సమస్యల పరిష్కారానికి 23వ తేదీన జరుగు ధర్నాను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు

## కూటమి సంవత్సర పాలనలో జిల్లాకు ఒరిగింది శూన్యం

- హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం
- ఉపాధి పెండింగ్ బిల్లులు చెల్లించాలి
- స్మార్ట్ మీటర్లపై ప్రభుత్వ వైఖరేంటి?
- కూటమి, వైసిపి తోడుదొంగలు
- సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్
- దారి తప్పుతున్న టిడిపి కూటమి

ఏడాది పాలన పుస్తకం ఆవిష్కరణ

మనగళం, కర్నూలు :జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు రూ.10 వేల కోట్లు కేటాయించి తక్షణమే పూర్తి చేసి సాగు, తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. ఏడాది పాలనలో హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. శుక్రవారం కర్నూలు సుందరయ్య భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అధికారంలోకి రావడం కోసం ఆదాయంతో నిమిత్తం లేకుండా కేవలం ప్రజలను మభ్యపెట్టడం కోసం 143 వాగ్ధానాలు చేశారన్నారు. ఎంత మంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద రూ.15వేలు ఇస్తామని చెప్పారని, సగం మందికి ఇంకా రాలేదని, వచ్చిన వారికి కూడా రూ.13వేలే ఇచ్చారని తెలిపారు. ఆ పథకం కోసం 15వ ఆర్థిక సంఘం నిధులను వాడారని, పంచాయతీలకు నిధులు లేకుండా చేశారని అన్నారు. కేంద్రం ఓర్వకల్లు ఇండిస్టియల్ హబ్‌కు ఇచ్చిన నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అభివృద్ధికి ఒక్క రుపాయి కూడా ఇవ్వలేదని, ఏదైనా ఇచ్చినట్లు టిడిపి నాయకులు చూపిస్తే తమ ప్రకటనను వెనక్కి తీసుకుంటామని చెప్పారు. జిల్లాలోని ప్రాజెక్టులకు ఒక్క రుపాయి కూడా కేటాయించలేదని, వేదవతి, గుండ్రేవుల వంటి వాటి ప్రస్తావన లేదని, హంద్రీనీవా నత్తనడకన సాగుతోందని తెలిపారు. జిల్లా ప్రాజెక్టులను పట్టించుకోకుండా బనకచర్లతో రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని అంటున్నారన్నారు. గతంలో పట్టిసీమతో రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని చెప్పారని, ఒక్క ఎకరాకైనా నీళ్లు అందాయా అని ప్రశ్నించారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే సస్యశ్యామలం అవుతుందని, అందుకు రూ.80వేల కోట్లు అవసరం లేదని, రూ.10వేల కోట్లు ఇస్తే చాలని చెప్పారు. బనకచర్లతో వచ్చే నీళ్లు జిల్లా ప్రాజెక్టుల నుంచే తీసుకోవచ్చని విశ్రాంత ఇంజనీర్ సుబ్బరాయుడు చెబుతున్నారన్నారు. పోలవరమే పూర్తి కాకుండా బనకచర్ల ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రజల ఆలోచనను మళ్లించడానికి తప్ప మరొకటి కాదన్నారు. పొగాకు కొనని పరిస్థితి ఉందని, టిడిపి నాయకులు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. ఈ ప్రభుత్వంలో ఏ సమస్యా పరిష్కారం కావడం లేదన్నారు. అధికారంలోకి రాకముందు స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చారని, ఇప్పుడు బలవంతంగా పెట్టిస్తున్నారని తెలిపారు. స్మార్ట్ మీటర్ల ప్రభుత్వ వైఖరి ఏంటని ప్రశ్నించారు. ప్రజలపై భారాలు వేయడం తప్ప మేలు జరిగిందేమీ లేదన్నారు. గతంలోని వైసిపి, ప్రస్తుత కూటమి తోడుదొంగలని ఎద్దేవా చేశారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు రూ.10 వేల కోట్లు కేటాయించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. 8 నెలలుగా ఉపాధి హామీ బిల్లులు రావడం లేదని, జిల్లాలో రూ.100 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిఎస్సీలో సగం పోస్టులు కోత పెట్టారన్నారు. సంవత్సరంలోనే ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, అది రాకుండా ఉండాలంటే ప్రజలకు మేలు చేయాలని లేకుంటే జగన్‌కు పట్టిన గతే చంద్రబాబుకూ పడుతుందని చెప్పారు. ప్రజలపై భారాలు వేయకుండా చూసుకోవాలని, జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల మాట్లాడుతూ వైసిపిపై నాలుగేళ్లకు వ్యతిరేకత వస్తే కూటమిపై ఏడాదికే వచ్చిందన్నారు. మహిళలకు చెప్పిన నెలకు రూ.1500, ఉచిత బస్సు ఇంకా అమలు కావడం లేదన్నారు. ఈ ప్రభుత్వంలో వైన్ షాపులు బార్లలా మారిపోయాయని, బెల్టు షాపులు పెరిగిపోయాయని, ఆ ప్రాంతాల్లో మహిళలు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మద్యం డబ్బులతో ప్రభుత్వాన్ని నడపాలనుకోవడం మంచిది కాదన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని, మహిళలపై హింసను అరికట్టాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు దారి తప్పుతున్న టిడిపి కూటమి ఏడాది పాలన పుస్తకాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ, కెవి నారాయణ, టి.రాముడు, ఓల్డ్ సిటీ కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.



# ది...'లీడర్'



**జన..సేనాని...సంధ్య విక్రమ్ కుమార్**
**'కోరితే'...'కాదన'డు....'అడిగి'తే...'లేదన'డు...'మొండి'తనమే...తన....'బలం'...అదే...తన....బల'హీనత'...పార్టీ పటిష్టతే....లక్ష్యం...పార్టీ బలోపేతమే...ధ్యేయం.....అధిష్టానం ఆదేశాలే...శిరోధార్యం...జనసేనాని....చెప్పిందే...వేదం....**

- మధ్యతరగతి వ్యవసాయ కుటుంబాన..జన్మించాడు
- రాజకీయ నేపథ్యమున్న...ఇంట...పెరిగాడు
- తల్లి,దండ్రుల నుంచి ఆదర్శ భావాలను, నైతిక విలువలను వారసత్వంగా...పుణికి పుచ్చుకున్నాడు
- ఉన్నత విద్యలను...అభ్యసించాడు
- బాల్యం నుంచి...స్వతహాగా...మంచి..చదువరే
- ఆస్తి తగాదాలు...విద్యార్జనకు...అవరోధంగా...నిలిచాయి
- కుటుంబ పెద్దగా...చదువుకు....స్వస్తి... పలికి, వ్యాపార రంగాన...రాణించాడు
- చిన్ననాటి నుంచి..రాజకీయాలంటే...ఆసక్తి...మెండు
- రాజకీయ..అ(తె)రంగేట్రం చేసి...కార్యక్షేత్రాన...నాయకుడయ్యాడు
- అలుపెరుగని..పోరాటాలతో...అందరికీ...ఆప్తుడయ్యాడు
- సొంత నిధులను...వెచ్చిస్తూ, ఆపద్భాంధవుడిగా...నిలిచాడు
- నమ్మిన..పార్టీ...నట్టేట...ముంచింది
- కొంత కాలం...నైరాశ్యంలో..కూరుకుపోయినా...వెరువనూ...లేదు... వెనుకంజేయనూ....లేదు
- సమాజ..సేవలో...ముందుకుసాగాలని...నిర్ణయించుకుని,తన మనోభావాలతో జతగూడే....పార్టీలో...చేరాడు
- జన సైనికుల...దరి చేరి,వారిలో..ఆత్మ స్థైర్యాన్ని.. నింపేందుకు అహరహం..శ్రమిస్తున్న...జన నేత
- ప్రస్తుత రాజకీయాలు స్వార్థపూరితమని... నిర్భయంగా...అంగీకరించే...నిజవాది
- మహిళలు...మహరాణులుగా...రాణించాలంటోన్న...మహిళాభ్యుదయవాది
- దుర్వ్యసనాలను వీడి, సమయపాలనతో...జీవితాల్లో....స్థిరపడాలని... యువతకు..సూచిస్తున్న...మార్గదర్శి
- బలవణ్మరణాలు...సమస్యలకు...పరిష్కారం కాదని.. అన్నదాతలకు....హితవు పలుకుతున్న..రైతన్నల...పక్షపాతి
- ప్రజా సేవలో నిమగ్నుడై,వారి మదిలో...సుస్థిర స్థానాన్ని... పొందడమే...జీవితాశయమంటోన్న...సదాశయవాది

(....నిగర్వి,నిరాడంబరుడు,వినయశీలి,సమాజ సేవకుడు, కోడుమూరు జనసేన నాయకుడు..సంధ్య...విక్రమ్ కుమార్...జీవిత విజయ ప్రస్థానమిది....)

(యస్.బి.నందకిషోర్,సీనియర్ జర్నలిస్ట్ మొబైల్ నెంబర్స్ : 80087 88416, 94900 19196)

(మన గళం,కర్నూలు ప్రత్యేక ప్రతినిధి) : నియోజకవర్గ పరిధిలో...ఓ...నిరుపేద...కూతురు...ఉన్నత విద్యలను అభ్యసించాలనే ఆశయమున్నా, ఆర్థిక పరిస్థితి సహకరించక...విద్యార్జనకు దూరమైంది...ఈ విషయం..నియోజకవర్గంలోని నేతలందరికీ...తెలుసు. కానీ..ఏ..ఒక్కరూ స్పందించని దుస్థితి...ఈ విషయం తన దాకా వచ్చిన వెంటనే..ఆ విద్యార్థిని విద్యార్జనకు అవసరమైన ఆర్థిక సాయాన్ని..అందించి...ఆ విద్యార్థిని విద్యకు దూరమవకుండా...చేసి...విద్యా ప్రదాతగా..మారాడాయన..."

"...గ్రామంలో... తినడానికి తిండి గింజలు లేక, ఉపాధి కరువై....విలవిలలాడి పోతోన్న...ఓ...కుటుంబ దుస్థితి....తన దాకా వచ్చింది. క్షణమైనా యోచించక, తన పార్టీకి చెందని కుటుంబమైనా...నిత్యావసర సరుకులను పంపి....తనకు పార్టీ ముఖ్యం కాదని చాటి చెప్పిన...మానవతావవాదాయన..." "... ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై రహదారిపై పడి ఉన్నాఅటు వైపుగా వెళ్తోన్న వారెవ్వరూ...ఆ..మాకెందుకులే....అని...పట్టించుకోని పరిస్థితుల్లో...అటుగా వెళ్తోన్న తాను..స్పందించాడు..అందరూ అనుకున్నట్లుగ గాక...భిన్నంగా..వ్యవహరించి...సకాలంలో క్షతగాత్రుడిని ఆసుపత్రికి తన వాహనంలో తీసుకువెళ్లి, వైద్య సేవలు అందేలా చూసి, ప్రాణాలు కాపాడిన...ప్రాణదాత...ఆయన...."ఇలా....చెప్పుకుంటూ...పోతే....ఒక్కటా ? రెండా ?...ఇలాంటి ఘటనలు...కోకొల్లలు...పట్టుమని రెండు పదుల వయస్సైనా నిండనంతనే...రాజకీయ అ(తె)రంగేట్రం చేసిన నవ యువకుడాయన. బతకడమంటే..మనం,మన వాళ్లు హాయిగా, సుఖ,సంతోషాలతో జీవించడమే కాదు..అందరూ...బాగుండాలి,అందులో..మేముండాలన్న సదాశయాన్ని త్రికరణశుద్ధిగా...తన జీవితానికి అన్వయించుకుని, ఆచరిస్తూ..వస్తున్ననేత..ఆయన. ప్రజా క్షేత్రాన...రాణిస్తూ, ముందుకు సాగిన...తనకు అంతవరకు తానక్కరకొచ్చిన...పార్టీ...తనను...సమాదరించక...నిరాదరిస్తే...నైరాశ్యంలో కూరుకుపోయాడు..అయితే...అది...కొంత వ(మే)రకే....తానున్నది..నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసమని, వారి సంక్షేమం కోసం...తాను కార్య క్షేత్రాన...కాలు మోపి, కదం తొక్కక తప్పదని...గ్రహించాడు. తన వారి కోసం, తనను నమ్ముకున్న వారి కోసం...మళ్లీ అలుపెరుగని...పోరాటాలు చేసేందుకు...కార్యోన్ముఖుడయ్యాడు.





ఉవ్వెత్తున..ఎగిసి పడే కెరటంలా...గోడకు కొట్టిన బంతిలా...మళ్లీ అదే వేగంతో...ప్రజా క్షేత్రాన...నిలిచాడు...జన సైనికుడిగ...ప్రజా క్షేత్రాన...కాలు మోపిన తాను...నియోజకవర్గ పరిధిలో జన నేతగ...ఎదిగాడు. -పెళ్లైనా..చావైనా, సుఖమైనా, దు:ఖమైనా..అవసరార్థులకు.....తానున్నానంటున్నాడు.అందరికీ అభయహస్తమై...ముందుకు సాగుతున్నాడు.... తనకు...పదవి కాదు..నియోజకవర్గ ప్రజల ప్రగతి...ముఖ్యం...ఓ..దళిత సామాజిక నియోజకవర్గంలో తాను చేరిన అనతి కాలంలోనే, ఏకంగా..300ల కుటుంబాలు తానున్న పార్టీలో చేరాయంటే తన పట్ల ఆ నియోజకవర్గంలోని స్థానికులకు ఎంతటి ఆదరాభిమానాలున్నాయో, మరెంతటి విశ్వాసముందో..ఎవ్వరికైనా ఇట్లే అవగతమవుతుందనడంలో...ఎలాంటి అతిశయోక్తి లేదు. తానే...కోడుమూరు జనసేన నాయకుడు..సంధ్య విక్రమ్ కుమార్....

స్వగతం :

పూర్తి పేరు : సంధ్యా విక్రమ్ కుమార్

తల్లి,దండ్రులు : పులికంటి దేవమ్మ, సంధ్యా సజీవరావ్ దంపతులు

స్వస్థలం : రంగాపురం గ్రామం,సి.బెళగల్ మండలం,కర్నూలు జిల్లా

పుట్టిన తేదీ : 21.02.1990

కుటుంబ నేపథ్యం : వారిది వ్యవసాయ నేపథ్యమున్న కుటుంబం. తన తండ్రికి 30 ఎకరాల వ్యవసాయ భూముండేది. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీలో పెద్దలు కోట్ల విజయభాస్కర రెడ్డి, రాంభూపాల్ చౌదరి లాంటి మహామహులకు తన తండ్రి ప్రధాన అనుచరుడిగా ఉండేవారు. అంతే కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారం సైతం చేసేవారు.

కుటుంబం : వారికి 2010,నవంబర్ 26న వివాహమైంది. వారిది ప్రేమ వివాహం. తన జీవిత సహధర్మచారిణి పేరు సరితా రెడ్డి, తాను సి.ఏ.కోర్సును పూర్తి చేశారు. కుటుంబ కార్యకలాపాల నిర్వర్తణలో తనకు చేదోడు,వాదోడుగా ఉంటున్నారు. ఆ దంపతులకు ఇద్దరు కుమారులు. వారి పెద్దకొడుకు పేరు సంజయ్ కుమార్, తాను 8వ తరగతి చదువుతున్నాడు. చిన్నబ్బాయి పేరు సాహస్ కుమార్, తాను 3వ తరగతి చదువుతున్నాడు.

విద్యాభ్యాసం : తాను 1వ తరగతి నుంచి 10వ తరగతి దాకా కర్నూలు నగరంలోని స్థానిక అబ్బాస్ నగర్ లో ఉన్న రవీంద్ర హైస్కూల్ లో చదివారు. ఆనక ఇంటర్ కోర్సును మాస్టర్స్ కళాశాలలో, డిగ్రీ కోర్సను శంకరాస్ కళాశాల నుంచి పూర్తి చేశారు.

మంచి..చదువరే : తాను చిన్ననాటి నుంచి విద్యార్జనలో స్వతహాగా మంచి చదువరే. అయితే బంధువులతో ఆస్తి గొడవలతో కొంత చదువు కుంటుపడింది. తన తల్లికి ఆసరాగా ఉండాల్సి రావడంతో డిగ్రీ తో చదువుకు స్వస్తి పలికారు.


బిజినెస్ మెన్ : తన విద్యాభ్యాసానంతరం బతుకు బండిని లాగేందుకు ఫోర్ వీలర్ వెహికల్స్ క్రయ,,విక్రయాలు సాగించారు. అంతే కాకుండా రియల్ ఎస్టేట్ రంగంలోనూ కాలు మోపి రాణిస్తున్నారు.

న(మె)చ్చిన...నాయకులు : ప్రజలతో మమేకమై సేవ చేసే నేతలంతా తాను మెచ్చిన, తనకు నచ్చిన నాయకులే. బెస్ట్ ఫ్రెండ్స్ : ఓకే..ఒక్కరు. భాస్కర్, ఇంజనీర్ గా పని చేస్తున్న తాను తనకు బాల్య మిత్రుడు. బాధ-ఆనందం : దాదాపుగా 11 ఏళ్ల కాలం పాటు ప్రజల్లోనే అనునిత్యం ఉంటూ, వారి ఆదరాభిమానాలను గెలిచినా, పార్టీల రాజకీయ క్రీనీడలో ఎమ్మెల్యే టిక్కెట్ అందినట్లే అంది, చేజారిపోయింది. ఈ ఘటన తనను ఎంతగానో వే(బా)ధించింది. ఇక ఆనందించిన సందర్భాలంటే..ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా చేసిన కార్యక్రమాలు సక్సెస్ అయిన ప్రతిసారీ ఆనందించినవే. సినిమాలు : తక్కువగా చూస్తుంటారు. రాజకీయ,వినోదాత్మక చిత్రాలను తరచుగా చూస్తుంటారు. రుచి-అభిరుచి : తనకు మాంసాహారమంటే మక్కువ ఎక్కువ. ఇక..అభిరుచులంటే..ప్రజలతో నిత్యం ఇంటరాక్ట్ అవడమే. స్ఫూర్తి-ఆదర్శం : ఇంకెవరు..? తన తండ్రే తనకు ఆదర్శం, ఆయనే..తనకు స్ఫూర్తి. తన తండ్రికి ఎమ్మెల్యే అవ్వాలనే ఆశ ఉండేది. ఆ ఆశయాన్ని నిజం చేయడమే..తన..లక్ష్యం. రాజకీయ...అ(తె)రంగేట్రం : మొదటి నుంచి రాజకీయాలంటే తనకు ఆసక్తి, అనురక్తి ఉంది. తన తండ్రి కాలం నుంచి రాజకీయాలను పరికిస్తూ, పరిశీలిస్తూ ఆయన పెరిగారు.

అయితే...2009లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి దుర్మరణం పాలయ్యాక..తాను రాజకీయ అరంగేట్రం చేశారు. ఆనాటి నుంచి నేటి దాకా అనునిత్యం జనం వెంట, జనం నడుమే ఉంటూ, జన నేతగా..తాను కొనసాగుతున్నారు.

జన..సైనికుడిగా..ప్రస్థానం : జనవరి 5, 2025 న పార్టీ అధిష్టానం ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ని పంపగా గూడూరులో 4 వేల మంది ఆత్మీయులు,అభిమానులు,శ్రేయోభిలాషులతో జరిగిన భారీ బహిరంగ సభలో తాను కండువా కప్పుకుని, జనసైనికుడిగా జనసేన పార్టీలో తన ప్రస్థానాన్ని కొనసాగించారు. ఆనాటి నుంచి పార్టీ ఆదేశాల మేరకు సి.బెళగల్ లో సంక్రాంతి సంబరాలు ఏర్పాటు చేసి, ముగ్గుల పోటీలను నిర్వహించి 3 వేల మందితో కార్యక్రమాన్ని విజయవంతం చేయగలిగారు. అంతే కాకుండా కర్నూలు,బెళగల్, కోడుమూరు మండలాల్లో జన సైనికుల ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. పార్టీలో కార్యకర్తలను చేర్చుకుంటూ, వారికి అన్ను,దన్నుగ నిలుస్తున్నారు. మన గ్రామం - మన జనసేన పేరిట గ్రామాల బాట పట్టారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పట్టు సాధించేందుకు గ్రౌండ్ లెవల్ కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తూ,యువతను పార్టీ పట్ల ఆకర్షితులను చేసేందుకు కోడుమూరు లో కబడ్డీ పోటీలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులను అందజేశారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా చనుగొండ్లలో క్రీడా పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. దీంతో పాటు ఈస్టర్ పండుగను పురస్కరించుకుని పోలకల్ గ్రామంలో కబడ్డీ పోటీలను ఏర్పాటు చేసి, విజేతలకు బహుమతులను అందించారు. వీటితో పాటు జెండా పండుగ పేరిట పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తూ ప్రజా నాయకుడిగా తాను ముందుకు సాగుతున్నారు. పదవి...ప్రజాసేవకే : తన తండ్రికి ఎమ్మెల్యే కావాలనే ఆకాంక్ష బలీయంగా ఉండేది. తన తండ్రి ఆ కోర్కెను తీర్చుకోలేక పోయారు. తాను ప్రజల మదిలో ఓ నిరంతర సేవకుడిగా స్థానం సంపాదించుకుని, చిరస్థాయిగా నిలవాలని ఆశిస్తున్నారు. అయితే...వ్యక్తిగా ప్రజలకు తాను అందించే సేవల కన్నా ఓ







రాజకీయాలన్నీ..పూర్తిగా ధనమయమయ్యాయని, స్వార్థపూరిత రాజకీయాలే నడుస్తున్నాయనే భావన ప్రజల్లో ఉందంటే...అది ముమ్మాటికీ...వాస్తవమేనంటారాయన. అందుకు తనకు అందినట్లే అంది చేజారిన ఎమ్మెల్యే టిక్కెట్టే కారణమని, అయితే...నాయకులందరూ అలాగే ఉండరని, స్వచ్ఛ రాజకీయాలు నెరిపే నేతలు సైతం ఉంటారని, తాను సైతం వారిని ,అంటే దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యను ఆదర్శంగా తీసుకుని, వారి బాటలో ప్రజా సేవలో ముందుకు సాగి, స్వచ్ఛ రాజకీయాలు చేస్తానంటోన్న..సత్యవాది. .ఆయన.

నిరంతర...సేవకుడు : తాను ప్రతి నిత్యం నియోజకవర్గ పరిధిలో ఉన్న పలు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసేందుకే తపిస్తుంటారు. సామాజిక సేవా కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ ప్రజాహితైషిగా ముందుకు సాగేందుకుఅహరహం శ్రమిస్తుంటారు.





ఎవ్వరైనా, ఏ సమస్యపైనైనా తనను కర్నూలు ఎల్కూరు బంగ్లాస్ సమీపంలోన ఉన్న తన నివాసంలో నేరుగా కలిసి, తెలపవచ్చని, తగిన సాయం చేస్తానని ఆయన ఘంటాపథంగా చెబుతున్నారు. అలా వీలు కాని పక్షంలో తన మొబైల్ నెంబర్ : 63041 08733లో నైనా...అర్ధరాత్రయినా, అపరాత్రయినా...సంప్రదించవచ్చని, అందులో ఏ మాత్రం సంకోచించాల్సిన అగత్యమే లేదంటోన్న తాను..నిస్సందేహంగా...ఓ...ప్రజాహితైషి.

భవిష్యత్...కార్యాచరణ : నియోజకవర్గ పరిధిలో నదులు,చెరువులు,ప్రాజెక్టున్నా...పలు గ్రామాల్లో తాగునీటి సమస్యలు అధికంగా ఉన్నాయి. ఆ సమస్యల పరిష్కారానికి ఓ బలమైన ఉద్యమాన్ని నిర్మించడమే తన లక్ష్యం. రెండో ప్రధాన సమస్య...వలసలు. పనులు లేక,ఉపాధి కరువై పలువురు సుగ్గి బాట పడుతున్నారు.



హైదరాబాద్,గుంటూరు,తదితర ప్రాంతాలకు పిల్లా,పాపలను, ముసలి,ముతక వారిని వదిలేసి, పొట్ట చేత పట్టుకుని వెళ్లి పోతున్నారు. ఈ క్రమంలో పిల్లల చదువులు కుంటుపడుతున్నాయి. వలసలు నివారించి, స్థానికంగానే అందరికీ పనులు కల్పించేలా పోరాటాలు చేయడమే తన ధ్యేయం. ఇక..మూడో సమస్య...రోడ్లు, ప్రధాన రహదారులు సైతం సక్రమంగా లేవు.. రోడ్లు నాగరికతకు చిహ్నాలంటారు..పెద్దలు. ఆ రహదారుల బాగు కోసం ఉద్యమించడమే తన సంకల్పం. వీటితో పాటు విద్యా సంస్థలన్నవి సక్రమంగా లేవు. సి.బెళగల్, గూడురుల్లో ఇంజనీరింగ్, త్రిబుల్ ఐ.టి.లాంటి పెద్ద సంస్థలు ఏర్పాటయ్యేలా అధిష్టానానికి విన్నవించి, సాధించుకునేందుకు యత్నించడమే తన..కింకర్తవ్యం. ఇక..చివరిగా..పార్టీ కార్యకర్తల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపి,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పట్టును పెంచేందుకు శతథా యత్నించడమే..తన...ప్రయత్నం.

జీవితాశయం : అనునిత్యం ప్రజలతో మమేకమై, వారి మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలి. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా డెవలప్ చేసి, చరిత కెక్కాలంటోన్న...సదాశయవాది.


ముందుకు సాగుతున్నారు. పదవి...ప్రజాసేవకే : తన తండ్రికి ఎమ్మెల్యే కావాలనే ఆకాంక్ష బలీయంగా ఉండేది. తన తండ్రి ఆ కోర్కెను తీర్చుకోలేక పోయారు. తాను ప్రజల మదిలో ఓ నిరంతర సేవకుడిగా స్థానం సంపాదించుకుని, చిరస్థాయిగా నిలవాలని ఆశిస్తున్నారు. అయితే...వ్యక్తిగా ప్రజలకు తాను అందించే సేవల కన్నా ఓ ఎమ్మెల్యేగా చేయగలిగే సేవలే అధికంగా ఉండే అవకాశమున్నందున ఎమ్మెల్యే కావాలని ఆయన ఆశిస్తున్నారు. అయితే....ప్రజా సేవే తప్ప...పదవి తన పరమావధిగా కాదంటోన్న...తాను...ఓ..సమాజ హితైషి. ప్రజా పక్షపాతి : తానో విశాల భావాలున్న...ఆదర్శయువ నాయకుడు. ఈ నేపథ్యంలో యువత దుర్వ్యసనాలు వీడాలని,ఎంతో విలువైన సమయాన్ని వేస్ట్ చేయరాదని ...ఓ...మార్గదర్శిగా...సూచిస్తున్నారు. ఆకాశంలో సగం...అన్నింటా సమమనే రీతిన..ఎదిగిన మహిళలు ఉన్నత చదువులను అభ్యసించి, ఉపాధి,ఉద్యోగావకాశాలను అంది పుచ్చుకోవాలని, తద్వారా ఆర్థిక స్వావలంబన సాధ్యపడుతుందని హితువు పలుకుతూ..ఓ..మహిళాభ్యుదయవాదినని..చెప్పకనే..చెబుతున్నారు. స్వతహాగా వ్యవసాయ నేపథ్యమున్న కుటుంబాన్నుంచి వచ్చిన తాను...రైతన్నల పక్షపాతిగా..పంట దిగుబడులు రాక, వచ్చినా..తగిన గిట్టుబాటు ధరలు రాక...నైరాశ్యంలో అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడరాదని..సూచిస్తున్న...ఆయన...ఓ...దిశా నిర్ధేశకుడే. నిజవాది : ప్రస్తుత

## బిజెపి చేసిన సంక్షేమ పథకాలు మేకిన్ ఇండియా ప్రోగ్రాం లో పాల్గొన్న బిజెపి నాయకులు



మనగలం: ఈరోజు శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ అభిరుచి మధు ఆదేశాల ప్రకారం బిజెపి నాయకులు రంగసాయి రాజు గారి ఆధ్వర్యంలో నంద్యాల డిస్ట్రిక్ట్ కో- కన్వీనర్ శ్రీశైలం మండలం ప్రధాన కార్యదర్శిలు గద్వాల కృష్ణమాచారి మరియు శివారెడ్డి లింగాల గట్టు మండల ఉపాధ్యక్షులు రాజు సుందిపెంట గ్రామ ఉపాధ్యక్షులు ఏసుదాసు శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ మరియు లింగాల గట్టు గ్రామంలో మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల సుపరి పరిపాలన గురించి వివరిస్తూ ఈ 11 సంవత్సరాల కాలంలో బిజెపి చేసిన సంక్షేమ పథకాలు మేకిన్ ఇండియా ప్రోగ్రాం లో భాగంగా భారతదేశపు యొక్క రక్షణ వ్యవస్థ ప్రధాన నరేంద్ర మోడీ గారి తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు ఆపరేషన్ సిందూర్, ఆర్థిక రంగంలో దేశం సాధించిన పురోగతి, ప్రజలకు అందుబాటులో వైద్య బీమా తదితర అంశాలపై ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు రమణ, మల్లికార్జున్, రవి పాల్గొన్నారు.


## సున్నిపెంట శివారులో చిరుత పులి కలకలం



మనగలం : శ్రీశైల మండల కేంద్రమైన సున్నిపెంట గ్రామంలో చిరుత పులి కలకలం రేపింది. శ్రీశైలం- హైదరాబాద్ ప్రధాన రహదారిలోని శ్రీలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద ఇవాళ సాయంత్రం 5 గంటల సమయంలో చిరుత పులి ఓ కొండముచ్చును ఎత్తుకుని అడవిలోకి వెళ్లినట్లు భూ చక్రగడ్డ అమ్ముకునే వారు తెలిపారు. కొండముచ్చుల గుంపు, కుక్కల అరుపులతో అటుగా గమనించగా చిరుత పులి కొండముచ్చును ఎత్తుకెళ్తూ కనిపించిందని చెప్పారు......అనంతరం అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మధన్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది శ్రీ లక్ష్మీ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకొని డ్రోన్తో పరిసర ప్రాంతాల్లో వీడియో చిత్రీకరించారు. గ్రామ శివారు ప్రాంతాల్లో చిరుత పులల సంచారం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు



## గుమ్మకొండ గ్రామ ఆంజనేయ స్వామి గుడి ముందర గుప్త నిధుల త్రవ్వకం





మన గళం డోన్ మండలం పరిధిలో గుమ్మకొండ గ్రామ శివారులో కొండలలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పాతపాలెం ఆంజనేయ స్వామి గుడి చాలా పురాతనమైనది. ఇక్కడ శ్రావణమాసంలో ఆంజనేయ స్వామికిప్రత్యేకమైన పూజలు నిర్వహిస్తారు. ఈ గుడికి ఒక భక్తుడు ఒక పూజారిని నిర్ణయించి దీప నైవేద్యములు పెడుతూ ఉంటాడు కావున ఈ యొక్క పురాతనమైన ఆలయం చుట్టుప్రక్కల గొప్ప నిధి ఉంది అని గుడి పక్కన ఉన్నటువంటి రైతులకు తెలిసియున్నది. వారు తరచుగా గుప్త నిధులు త్రవే వారిని గత రెండు సంవత్సరాల క్రితం గుడి సమీపమునకు తీసుకొని వచ్చి త్రవించడం జరిగింది. అది తెలుసుకున్న గుమ్మకొండ గ్రామానికి చెందిన భక్తులు గ్రామ పెద్దలు రాత్రికాల సమయంలో వెళ్లి వారిని తరిమి వేయడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. అక్కడ నుంచి వెళ్లి పత్తికొండ నియోజకవర్గం తుగ్గలిపరిసర ప్రాంతాల్లో తవ్వుతున్నాగా పోలీసు వారు వారిని పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగిందని సమాచారం. గతంలో గుడిలో ఉన్నటువంటి అంజనేయ స్వామి వెండి కిరిటాలను గుర్తుతెలియని వ్యక్తి దొంగిలించడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసు వారు విచారణ చేసి దొంగిలించిన వ్యక్తితో రికవరీ చేయించడం జరిగింది. మరియు గత రాత్రి ఆంజనేయ స్వామి గుడి చుట్టూ ఉన్నటువంటి నాపరాతి బండలను తొలగించి పక్కకు పెట్టారు. ఇది గుప్తనిధుల కోసమే గుడి ప్రక్కల ఉన్నటువంటి రైతు క్రిష్ణగిరి మండలం కోయిలకొండ గ్రామానికి చెందిన ఈతకాయల రామాంజనేయులు కుమారులు కృష్ణ, సంజీవులు కలిసి గుప్తనిధులు త్రవే వారిని పిలుచుకొని వచ్చి గుప్తనిధిని తీసుకోవడంకోసం రాత్రంతా ప్రయత్నం చేశారు.అప్పటికే తెల్లవారేసరికి వారు వెళ్లిపోయినట్లు గుమ్మకొండ గ్రామానికి సంబంధించి భక్తులు పూజారి గ్రామ పెద్దలు తెలిపారు.

## ఆలూరు, ఆస్పరి మండలాల ఓబీసీ సెల్ చైర్మన్లుగా హజరత్ వలి, ఖాదర్



మన గళం కర్నూలు : కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం ఆలూరు మండల ఓబీసీ సెల్ చైర్మన్ గా హజరత్ వలి మరియు ఆస్పరి మండల ఓబీసీ సెల్ చైర్మన్ గా ఖాదర్ ను నియమించారు. రాష్ట్ర ఓబిసి సెల్ చైర్మన్ సొంటి నాగరాజు సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఓబిసి సెల్ చైర్మన్ డివి సాంబశివుడు హజరత్ వలీ, ఖాదర్ లను మండల ఓబీసీ సెల్ చైర్మన్ లుగా నియమించారు. వారికి మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ మెంబర్ ఎం సుధాకర్ బాబు , మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు , జిల్లా చైర్మన్ సాంబశివుడు వారికి పార్టీ కండువాలు వేసి నియామక పత్రాలు అందజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో షర్మిల నాయకత్వంలో, కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని పార్టీ కోసం కష్టపడి పనిచేస్తామని రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిగా చూడడమే మా ఆశయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం కాశీం వలి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్సి బజారన్న, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, జిల్లా మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల, జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఈ లాజరస్, ఐఎన్ టియుసి సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు డబ్బ్యా సత్యరాజు, షేక్ మాలిక్, అబ్దుల్ హై, డాక్టర్ వెంకప్ప మొదలగువారు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణకు విరాళం

మనగళం శ్రీశైలం : శ్రీశైలం టెంపుల్ కు ఈ రోజు (19.06.2025) దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణకు విరాళం రూ. 1,50,000/- (కె. సీతాకుమారి, హైదరాబాద్ వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి



# యోగాంధ్ర కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

- జిల్లా వ్యాప్తంగా 8.5 లక్షల మంది యోగాంధ్రలో భాగస్వామ్యం
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

మనగళం, నంద్యాల : 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని నేడు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే యోగ ఆంధ్ర కార్యక్రమాలకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శుక్రవారం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలు, మండలాలు, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో 4,644 ప్రదేశాలలో యోగాంధ్ర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. జిల్లాలో 20 లక్షల మంది జనాభా ఉండగా 8.5 లక్షల మంది వరకు యోగాంధ్ర యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని ప్రతిరోజు యోగాను దినచర్యగా భావించి దైనందిన కార్యక్రమంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. శనివారం నంద్యాల పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డులో ఉ.6:45 గం.ల నుండి 8 గంటల వరకు నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమంలో దాదాపు 5 వేల మంది పాల్గొంటున్నారని ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమీషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. మార్కెట్ యార్డులో ఐదు వేదికలతో పాటు గ్రిడ్స్, పారిశుద్ధ్యం, తాత్కాలిక టాయిలెట్స్, ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. యోగా కార్యక్రమానికి హాజరయ్యే వారికి టీషర్ట్స్, క్యాప్స్ సరఫరా చేయాలని ఈఈ, ఆర్ అండ్ బీ, జిల్లా పర్యాటక అధికారి, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. విశాఖపట్నంలో ప్రధానమంత్రి పాల్గొనే కార్యక్రమాన్ని లైవ్ లింక్ ఇవ్వడం జరుగుతుందని ఇందుకోసం ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే సాధకులకు త్రాగునీరు, అల్పాహారం అందించేందుకు వీలుగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. యోగా జరిగే ప్రాంతంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓ ఆదేశించారు. గ్రిడ్డుకు 50 మంది చొప్పున 2000 మందికి గ్రిడ్స్ ఏర్పాటు చేసుకునేలా డిఆర్డిఏ పిడిని కలెక్టర్ ఆదేశించారు. 50 మంది ఎన్సిసి, మరో 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను డిప్యూట్ చేయాల్సిందిగా సంబంధిత కమాండెంట్లను ఆదేశించారు. దివ్యాంగులకు ఒక ప్రత్యేక గ్రిడ్ ఏర్పాటు చేయాలని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ అధికారిని ఆదేశించారు. అదే విధంగా వందమంది సఖి సిబ్బందిని పాల్గొనేలా చూడాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. అలాగే శనివారం ఉదయం జరిగే ఈ యోగా కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, ఎన్జీవోలు, పాత్రికేయులు, పతంజలి, రామచంద్ర మిషన్, యోగా చైతన్యమండలి, ఆయుష్ తదితర విభాగాల యోగ గురువులు, సాధకులు హాజరు కావాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరూ జిల్లా వ్యాప్తంగా జరిగే యోగా కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



## నంద్యాల కలెక్టర్ కార్యలయంలో ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





మన గళం నంద్యాల : నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 7 లక్షల రూపాయలతో నిర్మించిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, భూగర్భ జల శాఖ డిడి రఘురాం, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నిత్యం కలెక్టరేట్ కు వచ్చే అర్జీదారులు, సందర్శకులు, అధికారుల, సిబ్బంది తదితర దాహార్తి అవసరాలను తీర్చేందుకు ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం ఉమ్మడి జిల్లా పరిషత్ రూ.7 లక్షలు విడుదల చేసిందన్నారు. గంటకు 500 లీటర్ల సరఫరా అయ్యే మినరల్ వాటర్ తో పాటు బోర్ వెల్, పంప్ సెట్టు, షెడ్ తదితర మౌలిక సదుపాయాలతో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.

# పొగాకు రైతులను ఆదుకోండి..

- నంద్యాల కలెక్టర్ కి విజ్ఞప్తి చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి.



మన గళం నంద్యాల : పొగాకు కొనుగోలు చేపట్టి రైతుల వద్ద ఉన్న పొగాకు కొనుగోలు చేపట్టకపోతే రైతులు మరీ ముఖ్యంగా కౌలు రైతులు పరిస్థితి చాలా దీనంగా మారుతున్న నేపథ్యంలో, ఈ పంట కొనుగోలుపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని నంద్యాల జిల్లా రైతులను ఆదుకోవాలని నంద్యాల జిల్లా కలెక్టరు రాజకుమారి కి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నంద్యాల జిల్లాలోని పలు మండలాలకు చెందిన పొగాకు ఉత్పత్తి రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ గారిని కలిసి పొగాకు రైతుల కష్టాలను, ఇబ్బందులను కలెక్టర్ కి బొజ్జా వివరించారు. నంద్యాల జిల్లాలో పొగాకు పంట సాగుబడి ఆరు దశాబ్దాలుగా జరుగుతూనే ఉంది. పొగాకు పంటను వివిధ కంపెనీలు నంద్యాల, ఓర్వకల్లు, చిలకలూరిపేట తదితర కేంద్రాలలో కొనుగోలును కొనసాగిస్తున్నాయి. కంపెనీలు రాతపూర్వకంగా, మౌఖికంగా చేసుకున్న ఒప్పందాల ప్రకారమే కాకుండా, వ్యవస్థీకృతం కానీ ఏజెంట్ల ద్వారా కూడా పొగాకు కొనుగోలు దశాబ్ద కాలంగా కొనసాగిస్తూనే ఉన్నాయని ఈ విధాన ప్రకారమే నంద్యాల జిల్లాలో రైతులు ప్రధానంగా కె.ఎఫ్.సి రకం పొగాకు సాగు చేయడం జరిగిందని ఆయన వివరించారు. కానీ గతంలో అనేక దశాబ్దాలుగా కొనుగోలు చేసిన కంపెనీలు వారి యొక్క వ్యవస్థీకృతం కానీ ఏజెంట్లు ఈ సంవత్సరం రైతుల పండించిన పొగాకు కొనుగోలు పై ఆసక్తి చూపడం లేదని తెలిపారు. ఈ విధంగా కొనుగోలు చేయని కె.ఎఫ్.సి రకం పొగాకు సుమారుగా 40000 క్వింటాళ్లు ఉంటుందని, కొనుగోలు జరగక రైతుల వద్ద మిగిలిపోయిన పొగాకు సుమారు 60 కోట్ల రూపాయల విలువ ఉంటుందని, రైతుల వద్ద ఉన్న పొగాకు కొనుగోలు చేపట్టకపోతే రైతులు మరీ ముఖ్యంగా కౌలు రైతులు పరిస్థితి చాలా దీనంగా మారుతున్న నేపథ్యంలో, ఈ పంట కొనుగోలుపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారికి ఆయన విజ్ఞప్తి చేసారు. పండిన పొగాకు పంటను వాతావరణం నుండి రక్షించుకునే ఏర్పాటులో భాగంగా పంట పొలాలలోనే తాత్కాలిక ప్లాస్టిక్ సీట్ల క్రిందనే రైతులు నిలువ చేసుకొని ఉన్నారనీ, వర్షాకాలం మొదలైన నేపథ్యంలో ఈ పంటను రక్షించుకోవడం మరియు ఈ సంవత్సరానికి పంట పొలాలను తయారు చేసుకోవడానికి రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను ఆయన కలెక్టర్ గారి దృష్టికి తీసుకొచ్చారు. అంతేగాక తెచ్చిన అప్పులు తీర్చడానికి, ఈ సంవత్సరం పంట పెట్టుబడులకు కూడా ఈ పొగాకు తక్షణమే అమ్ముకోవాల్సిన పరిస్థితి రైతులకు ఉందని కావున రైతుల దగ్గర ఉన్న పొగాకును కంపెనీల ద్వారా తక్షణమే కొనుగోలు చేయించడం ద్వారా గాని లేదా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలనీ ఈ విషయంలో కలెక్టర్ గారు ప్రతేక చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ విషయమై కలెక్టర్ గారు నంద్యాల జిల్లాలో పొగాకు రైతుల కష్టాలపై సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వానికి తెలియచేయడమేగాక, పొగాకు కంపెనీ వారితో సంప్రదించి రైతులను ఆదుకుంటామని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారితో నివేదిక తెప్పించుకుని ఉన్నతాధికారులకు పంపిస్తామని కలెక్టర్ గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, మరియు కలెక్టర్ ని కలిసిన బృందంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, పొగాకు ఉత్పత్తి దారుల సంఘం నాయకులు అమరేంద్రారెడ్డి, మధుసూధన్ రెడ్డి, చిన్న గోకారి, వెంకటసుబ్బయ్య, మధుగోపాల్, క్రిష్ణమహేశ్వరరెడ్డి, శ్రీనివాసులు మరియు వివిధ మండలాల రైతులు పాల్గొన్నారు.

# ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా జిల్లాలో విస్తృత తనిఖీలు

- బహిరంగ మద్యపానం చేస్తున్న వారిపై 116 కేసులో నమోదు
- చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక డ్రోన్ నిఘా.



మనగళం, నంద్యాల : జిల్లా వ్యాప్తంగా ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించి ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేశారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా గడిచిన 48 గంటలలో నిర్మానుష్య ప్రదేశాలు, తోటలు, పట్టణ, గ్రామ శివారు ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించిన వారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా మరియు విస్తృత తనిఖీల ద్వారా 116 మందిపై కేసులు నమోదు చేయడంతో పాటు ప్యాపిలి పోలీస్ స్టేషన్ పరిధిలో పోతుదొడ్డి గ్రామం నందు కోడి పందాలు నిర్వహిస్తున్న, ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 2కోళ్లను, 1800/- రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. నాటు సారా నిర్మూలనలో భాగంగా నాటు సారా విక్రయదారులపై 02 కేసులు నమోదు నమోదు చేసి 94 మద్యం బాటిల్లను స్వాధీనం చేసు కోవడం జరిగింది. గ్రామాలలో సారా విక్రయ దారులకు మరియు ప్రజలకు వాటి వలన కలిగే దుష్ప్రభావాలపై పోలీసు అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలను నివారించుటలో భాగంగా మోటార్ వాహన చట్టాన్ని ఉల్లంఘించిన 469 మందికి 2,99,810/-రూపాయల జరిమాన విధించడంతోపాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన 57 మంది పైన చట్ట ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో గ్రామసభలు నిర్వహించి గ్రామాలలో ఎలాంటి అల్లర్లు గొడవలు జరగకుండా అందరూ ఐకమత్యంతో ఉండాలని ఏదైనా సమస్య ఉంటే పోలీసు వారిని సంప్రదించాలని వారు పరిష్కారం చూపిస్తారని తెలియజేశారు అంతేకాక రోడ్డు ప్రమాదాలు సైబర్ క్రైమ్ నేరాలు బాల్యవివాహాలు మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటి గురించి ప్రజలలో చైతన్యం కలిగించడం జరిగింది. జిల్లాలో ఎవరైన చట్ట వ్యతిరేక మరియు క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## వైసిపి చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం





మనగలం : శ్రీశైలం ప్రాజెక్టు వైసీపీ నాయకులు చేస్తున నిరాధార ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలకు ఎదుర్కొవలసి వస్తుంది అని , టిడిపి కార్యదర్శి సురేష్ తెలియజేశారు.ఎన్నికలలో హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,ఒక ప్రణాళికతో ఉన్నారు. కుటమి ప్రభుత్య ఆధ్వర్యంలో సున్నిపెంట గ్రామంలో మునుపెనదులేని విధంగా అంతర్గత సిమెంట్ రోడ్లు వేయడం జరిగింది అన్నారు.గ్రామంలో ప్రధాన వీధుల్లో తారు రోడ్లు మరమత్తులు చేపడతామన్నారు. గత ప్రభుత్వంలో 18,000 వేల రూపాయలు ఉన్న ఇసుక ఈ ప్రభుత్వంలో 5,000వేల రూపాయలకు ప్రజలకు అందించడం జరుగుతుంది. తల్లికి వందనం పథకంలో కుటుంబంలో పిల్లలు ఎంతమంది ఉంటే చదువుకునే విద్యార్థులు అంతమందికి సంవత్సరానికి 13,000 రూపాయలు అందించట .ఉచిత గ్యాస్ సిలిండర్లు సంవత్సరానికి మూడు సిలిండర్లు దఫాలుగా, ఈ కూటమి ప్రభుత్వం అందజేయటం జరుగుతుంది.శ్రీశైలం దేవస్థానంలో సెక్యూరి సిబ్బందికి ఉపాధి కల్పించమని అన్ని పేర్కొన్నారు.

## శక్తి యాప్ ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన



మనగళం, నంద్యాల : జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు శుక్రవారం డిస్టిక్ హెడ్ క్వార్టర్, సబ్ డివిజనల్ శక్తి టీం ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్ జయరాం తన సిబ్బందితో ఎన్జీవో కాలనీ నలంద జూనియర్ కాలేజ్ నందు అక్కడ చదువుతున్న ఆడపిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి తద్వారా శక్తి టీం ప్రాధాన్యత 112, 1930 సైబర్ నేరాలపై అవగాహన ఫోక్సో చట్టాలపై అవగాహన చైల్డ్ మ్యారేజెస్ ఈవ్ టీజింగ్ మరియు ర్యాగింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది. వన్ స్టాప్ సెంటర్ ప్రాధాన్యత గురించి వాళ్లకు అవగాహన కల్పించడం జరిగినది. అమ్మాయిల సెల్ ఫోన్లలో శక్తి యాప్ లో డౌన్లోడ్ చేసుకోవాలని వారికి శక్తి యాప్ యొక్క ప్రాధాన్యత గురించి వివరించడం జరిగినది. ఈ సందర్భంగా సబ్ డివిజనల్ శక్తి టీం మరియు డిస్టిక్ హెడ్ క్వార్టర్ శక్తి టీం సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నలంద కాలేజ్ ప్రిన్సిపాల్ ని అభినందించారు.

# నంద్యాలలో ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు



మనగళం, నంద్యాల బీస్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నంద్యాల తెలుగు మహిళ విభాగం ఆధ్వర్యంలో నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ మహిళ అధ్యక్షురాలు విజయ గౌరీ , కౌన్సిలర్లు జైనాబి , శ్రీదేవి మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవలు అందిస్తూ, వేలాది పేదకుటుంబాల జీవితాలలో వెలుగులునింపుతున్న దివంగత నందమూరి తారకరామారావు కుమార్తె, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మానేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ వైస్ చైర్ పర్సన్, ఎండి, మహిళలకు మార్గదర్శికురాలు, శ్రీమతి నారా భువనమ్మ గారికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు . అలాగే వారు నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వాళ్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు పద్మావతి , పావని , నాగరత్నమ్మ , జోష్నా , జనసేన జయంతి , భారతి తదితరులు పాల్గొన్నారు


# కార్మికుల ను విస్మరిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పతనం ఖాయమని హెచ్చరించిన సీఐటీయూ

మన గళం గూడూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం గూడూరు పట్టణంలో శుక్రవారం మే డే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని కోరుతూ గూడూరులో సిఐటియు ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో సిఐటియు నాయకులు దానం ఉన్న అధ్యక్షతన కార్మికులతో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు డివిజన్ కార్యదర్శి జే,మోహన్ మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరుతూ లక్షలాదిమంది కార్మికులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తుంటే అక్కడ ఉన్న ప్రభుత్వం పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరించి వేలాది మంది కార్మికులను బలిగొందని ఆ నెత్తుటి మరకలు నుంచి పుట్టిన ఎర్రజెండా నాటి నుండి నేటి వరకు ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని పోరాటం చేయడం జరుగుతుందని బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న ఎనిమిది గంటల పని విధానాన్ని మోడీ ప్రభుత్వం గత 11 సంవత్సరాల కాలంలో పెట్టుబడిదారులకు కార్పొరేటర్ సంస్థలకు ఊడిగం చేయడం కోసం కార్మికుల పైన కక్షగట్టి ఎనిమిది గంటలకు పైగా 10,12,నుండి 14 గంటల వరకు పనులు చేయాల్సిందే అని నిర్ణయం చేయడం చాలా దుర్మార్గమని, కార్మికులను రోబోలుగా చూస్తున్నారు.

కానీ కార్మికుల ఆరోగ్య పరిస్థితులను అర్థం చేసుకోవడంలేదని, కేవలం లాభార్జన ధ్యేయంగా పనిచేస్తున్న కార్పొరేటు పెట్టుబడిదారుల సంస్థలకు ప్రభుత్వాలు వత్తాసు పలకడం కార్మికులను నాశనం చేయడం, నయా బానిసలుగా చేయడం కోసమే అని అన్నారు, మోడీ ప్రభుత్వం చెప్పిందే తడవుగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ ఆపై 12 నుండి 14 గంటలు పని చేయాలి అని రాష్ట్ర కేబినెట్లో నిర్ణయం తీసుకోవడం సరైంది కాదని వెంటనే కేబినెట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు. ఇప్పటికైనా కార్మికుల సంక్షేమం కోసం కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన ప్రభుత్వమే కార్మికులను రోబోలుగా తయారు చేసే దుర్మార్గమైన విధానాలను మానుకోవాలని లేకుంటే దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగేష్, మునప్ప, కొమ్మురాజు, హమాలి సంఘం అధ్యక్షుడు కృపానందం, చిరంజీవి,కార్మికులు సుధాకర్, ప్రభుదాస్, జైలు, నవీన్, ప్రదీప్, మరియు హమాలి కార్మికులు పాల్గొన్నారు



## మెగా ఫోన్ పట్టనున్న చందమామ?



మనగళం : నటి కాజల్ అగర్వాల్ మెగా ఫోన్ పట్టనున్నారు. కెరీర్ పీక్స్ ఉన్నప్పుడే తన చిరకాల మిత్రుడు గౌతమ్ కిచ్లుని పెళ్లాడేసి, వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన ఈ అందాల చందమామ.. 'భగవంత్ కేసరి'తో సెకండ్ ఇన్నింగ్స్ మొదలపెట్టారు. ఆ సినిమా ఘన విజయం సాధించినా ఆ క్రెడిట్ అంతా బాలకృష్ణ, అనిల్ రావిపూడిల ఖాతాలో పడిపోవడంతో కాజల్‌కి మాత్రం ఆ స్థాయి అవకాశం మళ్లీ రాలేదు. ఈ నెలలోనే ఆమె పార్వతీదేవి పాత్రలో నటించిన 'కన్నప్ప' చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే రెండు దశాబ్దాల తన అనుభవాన్నంతా క్రోడీకరించి, ఓ చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించేందుకు కాజల్ సిద్ధమయ్యారని బీటౌన్ టాక్. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికార ప్రకటన విడుదల కానుంది.

# మజిలీ దర్శకుడితో 25వ సినిమా?



మనగళం : అక్కినేని నాగచైతన్య 25వ చిత్రానికి రంగం సిద్ధమవుతున్నది. ప్రస్తుతం ఆయన కార్తీక్ దండు దర్శకత్వంలో తన 24వ సినిమాను చేస్తున్నారు. ఈ చిత్రం నిర్మాణ దశలో ఉంది. ఈ సినిమా తర్వాత శివ నిర్వాణ దర్శకత్వంలో నాగచైతన్య తన 25వ సినిమా చేయనున్నారు. ఇప్పటికే శివ నిర్వాణ చెప్పిన కథక చైతూ ఓకే చెప్పేశారు. మైత్రీ మూవీమేకర్స్ ఈ సినిమాను నిర్మించనున్నది. నాగచైతన్య, శివ నిర్వాణ కాంబినేషన్‌లో వచ్చిన 'మజిలీ' చిత్రం విమర్శకుల ప్రశంసలందుకోవడంతోపాటు వాణిజ్యపరంగా కూడా మంచి విజయాన్ని సాధించింది. వీరిద్దరు రెండోసారి కలిసి పనిచేస్తున్న ఈ చిత్రం 'మజిలీ'ని మించిన ఎమోషన్స్‌తో సాగుతుందని సమాచారం. ప్రస్తుతం శివ నిర్వాణ డైలాగ్ వెర్షన్‌ని సిద్ధం చేసుకునే పనిలో ఉన్నారు. ఈ ఏడాది చివర్లో ఈ సినిమా పట్టాలెక్కే అవకాశం ఉందని సమాచారం.

## 50కోట్లతో వారణాసి సెట్



మనగళం : రాజమౌళి సినిమా అంటేనే భారీతనానికి చిరునామా. గ్రాండ్ విజువల్స్..అందుకోసం రూపొందించే సెట్స్ విషయంలో ఆయనెప్పుడూ కాంప్రమైజ్ కారు. తాజా సమాచారం ప్రకారం మహేష్‌బాబుతో రాజమౌళి రూపొందిస్తున్న యాక్షన్ అడ్వెంచర్ మూవీ కోసం భారీ స్థాయిలో సెట్స్‌ను తీర్చిదిద్దుతున్నారట. ఆర్ఆర్ఆర్, బాహుబలి సినిమాల్లో వెండితెరపై సరికొత్త ప్రపంచాల్ని ఆవిష్కరించిన రాజమౌళి తన తాజా సినిమా కోసం దేశంలోనే అత్యంత ఖరీదైన సెట్స్‌ను వేయిస్తున్నట్లు తెలుస్తున్నది. వివరాల్లోకి వెళితే..రాజమౌళి, మహేష్‌బాబు కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా ఇప్పటికే మూడు షెడ్యూల్స్‌ను పూర్తి చేసుకుంది. తాజాగా కొత్త షెడ్యూల్‌కు సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో దాదాపు 50కోట్ల భారీ వ్యయంతో వారణాసి సెట్‌కు రూపకల్పన చేస్తున్నారని తెలిసింది. ఇక్కడ సినిమాకు సంబంధించిన కీలక ఘట్టాలను తెరకెక్కిస్తారని సమాచారం. యస్‌యస్ఎంబీ29 వర్కింగ్ టైటిల్‌తో రూపొందిస్తున్న ఈ చిత్రానికి కె.ఎల్.నారాయణ నిర్మాత.

## 'విరాటపాలెం: మీనా రిపోర్టింగ్' అద్భుత విజయం సాధిస్తుంది




మనగళం : థ్రిల్లింగ్ వెబ్ సిరీస్‌తో ప్రేక్షకులను ఉర్రూతలూగించిన దర్శకుడు కృష్ణ పోలూరు, ఇప్పుడు 'విరాటపాలెం: మీనా రిపోర్టింగ్' అనే మరో ఉత్కంఠభరితమైన సూపర్ నేచురల్ థ్రిల్లర్ వెబ్ సిరీస్‌తో మన ముందుకు వస్తున్నారు. అభిజ్ఞా వూతలూరు, చరణ్ లక్కరాజు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్, జూన్ 27న %జుజు%5లో ప్రత్యేకంగా ప్రసారం కానుంది. ఈ సందర్భంగా, గురువారం నాడు జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ప్రముఖ నటుడు నవీన్ చంద్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నవీన్ చంద్ర మాట్లాడుతూ విరాటపాలెం: మీనా రిపోర్టింగ్ పోస్టర్ నాకు చాలా నచ్చింది. అభిజ్ఞ పోలీస్ ఆఫీసర్‌గా చాలా చక్కగా కనిపించారు. 'రెక్కీ' నాకు ఎంతో ఇష్టమైన సిరీస్, అదే దర్శకుడు మళ్లీ ఈ సిరీస్‌తో వస్తున్నారు. అభిజ్ఞ, చరణ్ అద్భుతంగా నటించారనిపిస్తోంది. చాయ్ బిస్కెట్ నుంచీ అభిజ్ఞ నాకు తెలుసు, ఆమె అద్భుతమైన నటి. దివ్య వంటి రచయితలకు మంచి గుర్తింపు రావాలి. ఈ సిరీస్‌లో నాకు కూడా అవకాశం ఇస్తే బాగుండేది. ఈ సిరీస్ అద్భుతమైన విజయం సాధిస్తుంది. ఈ ట్రైలర్‌లో ఆసక్తికరమైన ఇన్వెస్టిగేషన్‌తో పాటు మూఢ నమ్మకాల కాన్సెప్ట్‌ను కూడా స్పృశించినట్లు కనిపిస్తోంది. జూన్ 27న 5లోకి వస్తున్న ఈ సిరీస్‌కు మంచి విజయం రావాలని కోరుకుంటున్నట్లు నవీన్ తెలిపాడు.

## ఎల్బీ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



మనగళం: హైదరాబాద్ నగరంలోని ఎల్బీ స్టేడియం శుక్రవారం ఉదయం యోగా శోభతో నిండిపోయింది. అంతర్జాతీయ యోగా దినోత్సవానికి కేవలం ఒక రోజు ముందుగా, ఈ కౌంట్‌డౌన్ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ప్రజలలో యోగా పట్ల అవగాహన పెంచడం, దాని ప్రాముఖ్యతను తెలియజేయడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమానికి కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి నేతృత్వం వహించారు. ఆయనతో పాటు పలువురు ప్రముఖులు ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, భారతీయ జనతా పార్టీ నాయకురాలు, నటి ఖుష్బూ సుందర్ తదితరులు హాజరై యోగాసనాలు వేశారు. వీరితో పాటు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యువ నటులు సాయి దుర్గాతేజ్, తేజా సజ్జ, నటి మీనాక్షి చౌదరి వంటి వారు ఉత్సాహంగా యోగాసనాలు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి నగర ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

# భారత్, ఇంగ్లండ్ తొలి టెస్ట్ మ్యాచ్‌కు వర్షం ముప్పు!




మనగళం : భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య టెస్ట్ సమరానికి రంగం సిద్ధమైంది. లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో నేటి తొలి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3:30 గంటలకు ఇరు జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా తొలి టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కానుంది. సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్టుల నుండి వైదొలగడంతో యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ భారత జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. అయితే, ఈ కీలకమైన మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టుతో పాటు ప్రతికూల వాతావరణం కూడా గిల్ సేనకు పెను సవాల్ విసిరేలా కనిపిస్తోంది. వాతావరణ శాఖ నివేదిక ప్రకారం, హెడింగ్లీలో మ్యాచ్ జరిగే ఐదు రోజుల పాటు ఆకాశం ఎక్కువగా మేఘాలతో కప్పబడి ఉంటుందని తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితులు సాధారణంగా పేస్ బౌలర్లకు అనుకూలిస్తాయి. బ్యాటర్లకు మాత్రం కఠిన సవాల్‌గా మారతాయి. దీనికి తోడు మ్యాచ్ జరిగే సమయంలో రెండు రోజుల పాటు వర్షం కూడా అంతరాయం కలిగించే సూచనలున్నాయి. ముఖ్యంగా టెస్టులో రెండో, మూడో రోజు ఉదయం పూట సుమారు గంటసేపు వర్షం పడే అవకాశం ఉందని, ఇది ఆట సాగడానికి ఆటంకం కలిగించవచ్చని అంచనా. అంతేకాకుండా మూడో, నాలుగో రోజు సాయంత్రం వేళల్లో తేలికపాటి జల్లులు కురిసే సూచనలు కూడా ఉన్నాయి. ఈ జల్లుల వల్ల మరుసటి రోజు ఆటపై, ముఖ్యంగా అవుట్‌ఫీల్డ్‌పై ప్రభావం పడే వీలుంది. అయితే, మ్యాచ్ మొదటి రోజు, చివరిదైన ఐదో రోజు మాత్రం వాతావరణం ఆట సజావుగా సాగేందుకు అనుకూలంగా ఉంటుందని సమాచారం. ఇంగ్లాండ్‌లో క్రికెట్ మ్యాచ్‌ల సమయంలో వర్షం పడటం, వాతావరణం తరచూ మారడం చాలా సాధారణ విషయం. ఈ నేపథ్యంలో ఈ మొత్తం ఐదు టెస్టుల సిరీస్‌లో వరుణుడు కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం హెడింగ్లీలో నెలకొన్న మేఘావృత వాతావరణం, వర్ష సూచన వంటి అంశాలు భారత జట్టు తుది కూర్పుపై (ప్లేయింగ్ ఎలెవన్‌పై) ఖచ్చితంగా ప్రభావం చూపిస్తాయి. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, టీమిండియా నలుగురు పేస్ బౌలర్లతో బరిలోకి దిగే వ్యూహాన్ని పరిశీలించవచ్చు. అలాంటప్పుడు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ వంటి స్పిన్నర్లలో ఒక్కరికి మాత్రమే తుది జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది. ఈ వాతావరణ సవాళ్లను అధిగమించి గిల్ సేన ఎలా రాణిస్తుందో చూడాలి.

# భారత యువ ఆర్చర్ల పతక జోరు



మనగళం : ఆసియాకప్ ఆర్చరీ స్టేజ్-2 టోర్నీలో భారత యువ ఆర్చర్ల పతక జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. గురువారం ఐదు వేర్వేరు టీమ్ విభాగాల్లో ప్రత్యర్థులను చిత్తు చేస్తూ కనీసం రజత పతకాలు ఖాయం చేసుకున్నారు. రెండో సీడ్ భారత పురుషుల రికర్వ్ టీమ్ ఏకపక్షంగా సాగిన సెమీస్‌లో 5-1తో బంగ్లాదేశ్‌ను ఓడించి ఫైనల్లోకి ప్రవేశించింది. ఆసియాకప్ ఆర్చరీ స్టేజ్-2 టోర్నీలో భారత యువ ఆర్చర్ల పతక జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. గురువారం ఐదు వేర్వేరు టీమ్ విభాగాల్లో ప్రత్యర్థులను చిత్తు చేస్తూ కనీసం రజత పతకాలు ఖాయం చేసుకున్నారు. రెండో సీడ్ భారత పురుషుల రికర్వ్ టీమ్ ఏకపక్షంగా సాగిన సెమీస్‌లో 5-1తో బంగ్లాదేశ్‌ను ఓడించి ఫైనల్లోకి ప్రవేశించింది. విష్ణుచౌదరి, పారాస్ హుడా, జుయల్ సర్కార్‌తో కూడిన భారత త్రయం..బంగ్లాపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్ సెమీస్‌లో వైష్ణవి పవార్, విష్ణు చౌదరి ద్వయం 5-3తో సింగపూర్‌కు చెందిన తబిత లిన్‌యో, యు లాంగ్ జోడీపై గెలిచింది. హోరాహోరీగా సాగిన పురుషుల కాంపౌండ్ టీమ్ సెమీస్‌లో భారత త్రయం కుశాల్ దలాల్, గణేశ్ తిరుమూరు, మిహిర్ అపార్ 30-29(షూటౌట్)లో ఆస్ట్రేలియాపై గెలిచి తుదిపోరులో నిలిచారు. మహిళల కాంపౌండ్ టీమ్ ఈవెంట్ సెమీస్‌లో షణ్ముకి , తేజాల్, తనిష్క 230-229తో కజకిస్థాన్‌ను ఓడించింది.

## వింబుల్డన్ మాజీ ఛాంపియన్ పెట్రా క్విటోవా వీడ్కోలు..



మనగళం : రెండుసార్లు వింబుల్డన్ ఛాంపియన్ పెట్రా క్విటోవా షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరున గ్రాండ్‌స్లామ్ టోర్నీ షురూ కానుందనగా టెన్నిస్‌కు రిటైర్మెంట్ ప్రకటించింది. ఈసారి వింబుల్డన్ టోర్నీలో వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చిన తను.. సుదీర్ఘ కెరియర్‌కు చరమగీతం పాడుతున్నానని తెలిపింది. ఈ ఏడాది తన కెరియర్‌ను ముగిస్తున్నానని.. సెప్టెంబర్‌లో వీడ్కోలు మ్యాచ్ ఆడుతానని వెల్లడించిందీ మాజీ వరల్డ్ నంబర్ 2. రిటైర్మెంట్ విషయాన్ని గురువారం సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంది క్విటోవా. 'మరొకసారి వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ ఆడడం కోసం ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. నా కెరియర్‌లో ఎంతో అందమైన జ్ఞాపకాల్ని పోగేసుకున్న టోర్నీ ఇది. అయితే.. యూఎస్ ఓపెన్ నాకు ఆఖరిది. అక్కడి హార్డ్ కోర్టులో నా ఆట ఎలా ఉండనుంది? అనేది నేను ఇప్పుడే చెప్పలేను. సో.. యూఎస్ ఓపెన్‌తోనే రాకెట్ వదిలేద్దామని అనుకుంటున్నా' అని 35 ఏళ్ల క్విటోవా తెలిపింది. జూన్ 30న వింబుల్డన్ టోర్నీ ప్రారంభం కానుంది. ఆలోపే క్విటోవా వీడ్కోలు వార్తతో అందర్నీ షాక్‌కు గురి చేసింది. ప్రస్తుతం ఆమె ర్యాంక్ 572. చెక్ రిపబ్లిక్‌కు చెందిన క్విటోవా మహిళల సింగిల్స్‌లో అత్యుత్తమంగా రెండో ర్యాంక్ సాధించింది. తమ దేశం ప్రతిష్ఠాత్మక ఫెడరేషన్ కప్ (ప్రస్తుతం బిల్లీ జీన్ కింగ్ కప్‌గా పిలుస్తున్నారు)లో ఆరు టైటిళ్లు గెలుపొందడంలో కీలక పాత్ర పోషించింది. ఈ టెన్నిస్ బ్యూటీ రెండేళ్ల క్రితం వింబుల్డన్ టోర్నీలో ఆడింది. నిరుడు ఆల్ ఇంగ్లండ్ క్లబ్ జరుగుతున్న సమయంలోనే క్విటోవా తొలిసారి తల్లి అయింది. పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆ తర్వాత 17 నెలల విరామం తీసుకున్న తను.. ఈ ఏడాది ఫిబ్రవరిలో మళ్లీ కోర్టులో అడుగుపెట్టింది.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310